19/5/57

సంపుటము 11 సంచిక 131

Estd. 1938. Reg.H. 48.

గోలకొండపత్రిక

హైదరాబాద్ ఆదివారము 19-5-57

సంపాదకుడు: వి.వి. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

6 పేజీలు 10 నయాపైసలు

100566

"ఇంకెవ్వరూలేక నేనార్థికమంత్రి నయ్యాను"

న్యూఢిల్లీ, మే 18: కాంగ్రెస్ పార్టీలో ఆర్థికశాఖను నిర్వహించగలవారు మరెవ్వరూ లేకపోవడంవల్ల తను కేంద్రార్థిక మంత్రి కావలసి వచ్చిందని యీ మధ్య విలేఖరుల గోష్ఠిలో శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు. తను తెలివితేటలున్న వాడనికాదు, ఏదో ఆర్థిక వ్యవహార దక్షుడనికాదు యీ పదవి ఇచ్చింది - అని ఆయన పేర్కొంటూ తన్నులు తగ్గించడంగాని మార్చడంగాని విషయాన్ని పదే ప్రకటించేందుకు కాలిపెడుతున్నారా అన్న ప్రశ్నకు "నేను స్వేచ్ఛగా తీసిన నిర్ణయం 1941లో దాన్ని పదులుకున్నాను. ఇప్పుడు నేను దాచుకున్నదేమీ లేదు" అని జవాబిచ్చారు.

"నన్ను నిలబెట్టి కాల్చాలని వ్రాశారు"

తనకు వచ్చిన లేఖలనుగూర్చి శ్రీ టి. టి. కె

న్యూఢిల్లీ, మే 18: "బడ్జెటు ప్రతిపాదనలకర్వాత నాకు అనేక లేఖలు వచ్చాయి. అందులో ఒకదానియందు నన్ను నిలబెట్టి కాల్చివెయ్యాలని కూడా వ్రాశారు!" అని నేడు కేంద్రార్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విలేఖరులతో అన్నారు. మరొకరు ఒక లేఖ వ్రాస్తూ అన్న, తన్నులకూ అవకాశమిచ్చినందుకుగాని, అర్థికమంత్రి విద్యార్థిగా మాత్రం పెరిగకుండా చూడడం అవసరమని సూచించారట.

కేంద్రానికీ కేరళకూ కలహం తప్పదనుకున్నవారికి పూర్తినిరాశ

త్వరలో సంగీత నాటక అకాడమీ శాఖ స్థాపన

ప్రధాన న్యాయమూర్తి రాజనున్నారి విమర్శపై రాష్ట్ర విద్యా మంత్రి తెలివిడి

హైదరాబాదు, మే 18

ఆంధ్రరాష్ట్రప్రభుత్వం ఇప్పటి వరకూ సంగీత నాటక అకాడమీ శాఖను స్థాపించనందుకు యీ మధ్య అఖిలభారత సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు మద్రాసు ప్రధానన్యాయమూర్తి శ్రీ వి. వి. రాజనున్నారి విమర్శను ప్రస్తావించి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎన్. వి. వి. సత్యనారాయణ త్వరలోనే అకాడమీ శాఖ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని నేడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రధాన సమస్యల నెదుర్కొంటుందని పత్రికలు తప్పుగా అర్థం చేసుకోవడం వల్ల తెలంగాణ ప్రాంతంలో పైళ్ళ మేరకు ప్రాథమిక పాఠశాలలే లేనిచోట్లున్నాయి. మరుగుజ్జుతనం వంటి విషయాలకు ప్రాధాన్యమిచ్చాలన్న తలంపుతో సంగీత నాటక అకాడమీ శాఖస్థాపన ఆలస్యమైంది అనిపించిన విధానమని వివరించారు.

నేడు శ్రీ సత్యనారాయణ రాష్ట్ర విలేఖరులతో మాట్లాడుతూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

అలాగే ప్రాంతీయ శాఖా పరీక్షలలో తప్పిన టీచర్లు విద్యా శాఖ నుండి ఎలా తొలగించడానికి వస్తారో తనకర్థం కావడం లేదంటూ వారు ఇంకా శాఖలో ఉద్యోగాలకు ప్రయత్నించుకోవడమే మంచిదని వారి విషయం ప్రభుత్వం ఇరవయిలోచించదలచినదని నేడు విద్యామంత్రి స్పష్టం చేశారు.

సాంకేతిక విద్యాశాఖను ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టరు అధీనం నుండి వేరుపరచి ప్రస్తుతం సాంకేతిక విద్యాశాఖ అడిషనల్ డైరెక్టరుగా ఉన్న శ్రీ సి. వి. డి. మూర్తి అధీనంలో ఉంచినదని ఆంధ్ర ప్రాంతంలోని ఇంజనీరింగ్ కాలేజి సాంకేతిక పారిశ్రామిక పాఠశాలలు అన్నీ యీ శాఖ క్రిందికి వస్తాయని విద్యామంత్రి తెలిపారు. తెలంగాణలో అన్ని కళాశాలలూ ఉస్మానియా విశ్వవిద్యాలయం అధీనంలోనున్నాయి

ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిగోష్ఠి సందర్భంగా జరిగిన తెలంగాణ జిల్లాల కలెక్టర్లు, అభివృద్ధి కార్యక్రమాల అధికారుల సమావేశపు ఒక దృశ్యం.



రాజకీయాల ఒత్తిడికి లొంగవద్దు ప్రజా సహకారం సాధించాలని ముఖ్యమంత్రి

హైదరాబాద్, మే 18

ఆంధ్ర ప్రదేశ్‌లోని పదిహేను జిల్లాల సమగ్ర పరిపాలన బాధ్యత మీద పడవలసిందనీ అభివృద్ధి కార్యక్రమాల విజయానికై ప్రజల్లో విశ్వాసం సృష్టిస్తూ పరిపాలనా యంత్రాంగానికి ఎట్టి కృత్రిమ వాతావరణమూ ఏర్పడకుండా ప్రజల భాషలో వ్యవహారాలు నడిపించడానికి ఆయత్తం కావలసిందనీ యీ వేళ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి తెలంగాణ కలెక్టర్లను మరియు ఉన్నతాధికారులను ఉద్దేశించి కోరారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని తెలంగాణ కలెక్టర్లందరూ సమావేశం కావడం యిదే ప్రథమం. అభివృద్ధిగోష్ఠి సందర్భంగా విశ్వాసైన యీ కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి కాసు త్వరలో తెలంగాణ ప్రాంతంలో విస్తృత పర్యటనజరిపి అయా సమస్యలను పరిశీలించి అయా కలెక్టర్లు అధికారులతో చర్చించగలనని తెలియజేశారు.

కలెక్టర్ల సమావేశపు [illegible] లక్ష్యమని ముఖ్యమంత్రి [illegible] గ్రామీణ కార్యక్రమాలలో పోలీసు జోక్యం వల్ల శాంతి భద్రతల రక్షణకు ఎక్కువ తలబ్రద్దలుకొట్టుకోవలసిన పరిస్థితి లేదు. ఎడతెరపి లేని సమస్య అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణమొక్కటే. ఈ విషయంలో తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల సమస్యలకు ఎక్కువ తేడాలేదు. ఉభయప్రాంతాల్లో అధికారులు మంచిగా కృషి చేశారు. హైదరాబాదులో ఒక ఉదాహరణైన అన్నకారి ఒక ధైర్యవంతమైన పారిశ్రామిక విధానాన్ని అమలుజరిపారు. దానిలో పారిశ్రామిక కర్మాగార కార్యనిర్వాహకులు. కాని దాని నిర్వహణలో విఫలులు లేదంటూ ఎవరినీ మూసివేయలేదు. లోపాన్ని సరిదిద్దారు. ఒక్కొక్కచోట ఒక్కొక్క విషయం సంపూర్ణంగా లోపభూయిష్ఠమైనదిగా మారవచ్చు.

(రేపటి సంచికలో చూడండి.)

తెలంగాణలో కలెక్టర్లు ప్రజలమనుషులుకావాలి

పాత పద్ధతులు మార్చుకొని నడవాలి

ఉద్బోధ

హైదరాబాద్, మే 18

దేశాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మారిన పరిస్థితులను గమనిస్తూ అభివృద్ధి కార్యక్రమాల విషయంలో మన దేశపు గ్రామప్రాంతాలకు ప్రాముఖ్యం యివ్వాలని యీ వేళ తెలంగాణ జిల్లా కలెక్టర్ల సమావేశములో పాల్గొంటూ కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే అన్నారు.

సమావేశానికి ప్లానింగ్ మంత్రి శ్రీ వి. వి. రావు అధ్యక్షత వహించారు.

తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలన్నింటికీ ఉన్నతాధికారులు కలెక్టర్లు.

శ్రీ డే తన ప్రసంగంలో మనుషుల ప్రజలను మారుస్తూ తెలంగాణ ప్రాంతాన్ని విదేశస్థుల ప్రయోజనాలకోసం కయాకలేయబడిన పరిపాలనా యంత్రాంగానికి ప్రజల సహకారంతో దేశాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకుద్దేశించబడి ఏర్పాటైన యీనాటి పరిపాలనాపద్ధతికి ఉన్న తేడాను అధికారులు పూర్తిగా గమనించి వ్యవహరించాలన్నారు. జిల్లాలలో కాయుచిన్న పాయాలకుగాని ప్రవర్తిస్తున్న కొందరు కలెక్టర్ల పద్ధతుల నాయక నిరసించారు. అధికారులు సక్రమంగా వ్యవహరిస్తే ప్రజలలో ఉత్సాహం పెల్లుబికుతుందని శ్రీ డే పేర్కొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపట్ల ఉత్సాహం చూపుతూ పనిచేస్తున్న తెలంగాణ ప్రాంతం అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.

మంత్రి మొహిదీ నవాజ్ జంగ్ ప్రసంగం

రాష్ట్ర సహకార శాఖ మంత్రి నవాబ్ మొహిదీ నవాజ్ జంగ్ ప్రసంగిస్తూ నిజాం పాలనలో తెలంగాణ ప్రాంతమునకు అధికారులు కామే అధికారులుగానే తత్వం నేర్చుకున్నారనీ ఎక్కువ కస్టోడియన్ పద్ధతి అలవరుచుకున్నారనీ ప్రజల నుండి దూరమైన యీ పద్ధతి ఖరీదాన్ని అనుభవించారనీ అన్నారు. కొందరు అధికారుల్లోనికి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతతత్వాలు ప్రబలడాన్ని ఆయన నిరసించారు. ఆంధ్ర ప్రదేశ్ నిర్మితి యీ తేడాలు నిర్వచనలేనిన అవసరంలేదని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ఆంధ్ర తేడాలతో కొలవకూడదని ఆయన అంగీకరించారు.

బడ్జెటుమీద శ్రీ మూసా రాజాజీ విమర్శకు జవాబిస్తూ అన్న విలేఖరులతో శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు. [illegible] విమర్శకు జవాబివ్వడంలో [illegible] కోలేదు' అన్నారు.

బడ్జెటుమీద జరిగిన తప్పు అనుకూల నిరసనాయిలమీద పన్ను పెంచడమేనని 20 లక్షలకుగాను మొత్తం కోసం ప్రజల తప్పాన్ని ఇంకా వ్యతిరేకించకపోవడం అవసరమా అని ఆలోచించవలసి ఉంటుందనీ కూడా టి. టి. కె. అన్నారు.

తమమధ్య ఏమీ అభిప్రాయ భేదాలు లేవని ముఖ్యమంత్రి శ్రీ సంబూర్ణప్రసాద్

కొత్తబడ్జెటువల్ల జీవన వ్యయంలో వచ్చే మార్పులు

న్యూఢిల్లీ, మే 18

బడ్జెటులోని కొత్తపన్నుల ప్రతిపాదనలవల్ల జీవనవ్యయ సూచీసంఖ్య గ్రామాల్లో 1.2 శాతంనుండి 2.84 శాతానికి పట్టణాల్లో 3 శాతంనుండి 4.33 శాతానికి పెరుగుతుందని నేడు కేంద్రార్థికమంత్రి వెల్లడించారు.

సిమెంటు, ఉక్కుధరలు పెరగడం వల్ల కొన్నిచోట్ల ప్రజాధరలు ఖర్చు కూడా కొంతపెరుగగలదని ఆయన అంగీకరించారు.

బడ్జెటుమీద శ్రీ మూసా రాజాజీ విమర్శకు జవాబిస్తూ [illegible] శ్రీ టి. టి. కృష్ణమాచారి [illegible] విమర్శకు జవాబివ్వడంలో [illegible] కోలేదు' అన్నారు.

బడ్జెటుపన్నులలో జరిగిన తప్పు అనుకూల నిరసనాయిలమీద పన్ను పెంచడమేనని 20 లక్షలకుగాను మొత్తం కోసం ప్రజల తప్పాన్ని ఇంకా వ్యతిరేకించకపోవడం అవసరమా అని ఆలోచించవలసి ఉంటుందనీ కూడా టి. టి. కె. అన్నారు.

ప్రధాని నెహ్రూ సంపూర్ణ సహకారానికి వాగ్దానంచేశారని వివరణ

మద్రాసు, మే 18

కేంద్రానికీ, కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వానికీ మధ్య ఎటువంటి అభిప్రాయభేదంగాని లక్ష్య క్లిష్టతగాని ఏర్పడలేదు. కేంద్రమూ కేరళ ప్రభుత్వమూ కీచులాడుకోవాలని లోలోపల ఆశించిన వారికి వాతావరణం అంతా నిరాశాజనకంగాఉంది అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. సంబూర్ణప్రసాద్ ఇక్కడ ఉద్ఘాటించారు.

మద్రాసులోని కేరళ సమాజం యీ సాయంత్రం ఆయనను సన్మానించింది.

కాసు కేరళ రాష్ట్రానికి కలిగిన అనేక సమస్యలను, ద్వితీయ ప్రణాళికను గురించి ప్రధాని నెహ్రూతోనూ కేంద్ర ముఖ్యులతోనూ చర్చించానని ప్రధాని నెహ్రూ ఎంతో సానుభూతితో అన్నివిధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని వాగ్దానం చేశారని శ్రీ సంబూర్ణప్రసాద్ అన్నారు. [illegible] ప్రధాని నెహ్రూ సానుభూతి ప్రదర్శించారనీ సంబూర్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాలకు కూడా కేంద్రం సహాయపడుతుందని కాసు కేరళకు అనుకూలమైన [illegible] ప్రభుత్వం [illegible] సహకారం ఇస్తామంటూ అదే [illegible]

కృష్ణమాచారిపై ఎంపీలదాడి

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో గ్రుక్కత్రిప్పుకోజాలనంత విమర్శ

న్యూఢిల్లీ, మే 18

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ నేడు కేంద్రార్థికమంత్రి కృష్ణమాచారి బడ్జెటు పరిశీలనలో సాక్ష్యాలు పెట్రోలియం [illegible] తీవ్రంగా ఎత్తిచూపారు.

ప్రశ్నలు వర్షాలు కురిసినట్లు శ్రీ కృష్ణమాచారి తేరుకొని తన ప్రణాళిక, ఖర్చు, తగ్గించడానికిగాని, గరుత్వ పెంచడానికిగాని సర్దుబాటు కానన్నారు. పార్టీ నాయకులకు యీ విషయంమీద నిర్ణయం తీసుకోగల అధికారం ఉందని ఆయన సూచించారు.

నేడు జరిగిన లాంఛన ప్రాయ సమావేశానికి 80 మంది వచ్చారు. బడ్జెటుపై పార్లమెంటరీ పార్టీ అనేక సమావేశం 25 న జరుగుతుంది. లోకసభలో 23 నుండి నాల్గురోజులు బడ్జెటుపై చర్చ జరుగుతుంది.

తక్కువ దూరంపై విధించబడిన అనుకూలమైన రద్దుకాని శ్రీ డి. ఎస్. తివారి (ఆం-పి) కోరారు. కాంగ్రెసు తన [illegible] మార్చుకున్నదనడానికి యీ బడ్జెటు ప్రతిపాదనలే సాక్ష్యం. పెట్రోలియం [illegible] తీవ్రంగా ఎత్తిచూపారు.

ప్రశ్నల వర్షానికి తడిసిపోయిన శ్రీ కృష్ణమాచారి తేరుకొని తన ప్రణాళిక, ఖర్చు, తగ్గించడానికిగాని, గరుత్వ పెంచడానికిగాని సర్దుబాటు కానన్నారు. పార్టీ నాయకులకు యీ విషయంమీద నిర్ణయం తీసుకోగల అధికారం ఉందని ఆయన సూచించారు.

నేడు జరిగిన లాంఛన ప్రాయ సమావేశానికి 80 మంది వచ్చారు. బడ్జెటుపై పార్లమెంటరీ పార్టీ అనేక సమావేశం 25 న జరుగుతుంది. లోకసభలో 23 నుండి నాల్గురోజులు బడ్జెటుపై చర్చ జరుగుతుంది.

కుటుంబవ్యయం కొత్త పన్నులవల్ల పెరగదు

ఖర్చుపెరిగేందుకు మూలమైన ఆహారధరలు పెరగకుండాచూడాలని శ్రీ టి.టి.కె.

న్యూఢిల్లీ, మే 18

"కొత్త బడ్జెటు ప్రతిపాదనలవల్ల కుటుంబ వ్యయంలో గణించదగినంత మార్పేమీ ఉండదు" అని కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అభిప్రాయం వెల్లడించారు. మరి ఇప్పటికే ధరలు పెరిగాయికదా అని ప్రశ్నించగా ఆ యన పన్నులవల్ల ధరలు మారిన వస్తువులు వాటి ధరలను వివరించే పట్టికను ప్రభుత్వం ప్రచురిస్తుందని జవాబు చెప్పారు.

ఈ వేళ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కె. టీ, కాఫీ, అగ్గిపెట్టెలు, కిరసనాయిలమీద పెంచిన పన్నులవల్ల కుటుంబ వ్యయం అంతగా పెరగదని ఒక కుటుంబానికి పన్నువల్ల మాత్రం కొంత వ్యయం పెరుగుతుందని అన్నారు. కుటుంబానికి వినియోగం పెరగకూడదని ఉద్దేశంతో కాబట్టే కాను యీ పన్ను పెంచాడని అభిప్రాయపడుతుంటే పెరగకపోతే జీవనవ్యయం పెరుగదని ఆయన వివరించారు

'ఆహార ధరలవల్లనే ఖర్చు పెరుగుతున్నది'

తరోజ్ పన్నులవల్ల కాను 50 కోట్లు వరకు వసూళ్ళవుతే అందులో సగ్గిడీ నిధికిగాను 25 కోట్లు చేరాయి అవకలన్తున్నాయని శ్రీ కృష్ణమాచారి అన్నారు. అసలు ఆహార ధరలవల్ల ఖర్చు పెరుగుతున్నదేగాని కిరసనాయిలు, అగ్గిపెట్టెలు పన్నువల్ల కాదుకదా అని ఆయన పేర్కొంటూ ఆహారధరలు హేతుబద్ధమైన పరిధిలోనికి వచ్చేటట్లు జాగ్రత్త వహించాలని అన్నారు

ధరలు తగ్గాలంటే-

అసలు ధరలు తగ్గడానికి సరైన మార్గం పన్నులకు కంట్రోలు చెయ్యడం. కాని యీనాడు కాంగ్రెసు జాతీయగాని, కమ్యూనిస్టుగాని, సోషలిస్టుగాని పన్నులకు కంట్రోలు చెయ్యడానికి (శేషనాగుకు) ఒప్పుకోడు. మనదేశంలో యంత్రాంగంకూడా అందుకు తగినట్లులేదు. కాని యీ పన్నుల ప్రతిపాదనలను బడ్జెట్ కడిచిన తర్వాత సవరణకు ఖాళీలేక గలదన్న ధైర్యం ఉంది అని శ్రీ టి. టి. కె. ప్రస్తావించారు.

20 లేదా 30 లక్షల ఆస్తి ఉన్నవారు కష్టపడి [illegible] పన్నులు కట్టేటట్లు చెయ్యడం [illegible] పన్నులు విధించడం సోషలిజానికి దారితీయకపోతే మరేమి దారి తీస్తుందో తనకర్థం కావడంలేదని ఆయన అన్నారు.

ఆదాయం పన్ను కట్టేవారు

ప్రస్తుత బడ్జెటు ప్రతిపాదనలను అనుసరించి ఆదాయపుపన్ను కట్టే వారిసంఖ్య మరో 4 లక్షలకు పెరుగుతుందని ప్రస్తుతం అనంఖ్య 5 లక్షలుందని ఆర్థికమంత్రి తెలిపారు. తన ప్రతిపాదనలు సాధ్యమైనంత సమాన లక్ష్యానుగుణంగానే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

సహకార సంఘాల ఎన్నికలు

తాత్కాలికాధ్యక్షుడు

వరంగల్, మే 18

తిరిగి నగర పురపాలక సంఘపు ఎన్నికలు జరగేవరకూ శ్రీ చెరుకు కాంతయ్యగారు తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నికయినట్లు యిక్కడి వర్గాలు భావిస్తున్నాయి. పురపాలకసంఘ కాంగ్రెస్ పార్టీ సమావేశం యీ నెల 25 న జరుగనున్నది.

నగరంలో 116 డిగ్రీల వేడిమి

వరంగల్‌లో [illegible] నేడు ఉష్ణోగ్రత 116 డిగ్రీలకు చేరుకుంటూ వచ్చినట్లు [illegible] స్థానాయి.

(స్వ-వా)

భద్రాచలంవద్ద వంతెన నిర్మాణం

ప్రభుత్వం అధిక ప్రాముఖ్యం ఇస్తున్నదని వివరణ

భద్రాచలం, మే 17

గోదావరినదికి భద్రాచలంవద్ద నీటిమునగగల కొత్తవంతెననునిర్మించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అధిక ప్రాముఖ్యము నియ్యగలదని హైకోర్టు అండ్ లా డిపార్టుమెంటు మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నేడు యిక్కడ తెల్లడించారు.

ఆ వంతెన నిర్మాణం యిక్కడ జరగాలో నాలుగు ప్రదేశాలలో సర్వేజరుగుతున్నది. అనర్వే ఈనెలాఖరున పూర్తవుతుంది.

ఏప్రిల్ 10వ తేదీన జరిగిన బోటు ప్రమాదంలో 200కు పైగా యాత్రికులు మునిగిపోయిన తరువాత భద్రాచలంవద్ద వంతెన అవసరత మరింతగా గుర్తించబడింది.

పండుకున్న అన్నం కూడ అపహరణ

పశ్చిమ బెంగాల్‌లో ఆహార పరిస్థితి తీవ్రత

కలకత్తా, మే 18

పశ్చిమబెంగాల్‌లో ఆహారపరిస్థితి విషమించడం వాల్పిన ఫలితంగా ముర్షిదాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో పండుకున్న అన్నాన్ని కూడా దొంగిలించిన కేసులు వినవస్తున్నవి. నాడియా జిల్లాలో ప్రభుత్వం నెలకొలిపిన ఉచిత భోజనాలయాలకు సేలాలిగా వస్తున్నాడు.

బియ్యం, మొదలగాయిన కనీస అవసరపదార్థాలధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నవి. ప్రభుత్వం సహాయక చర్యలను గైకొంటున్నది.

పుష్టి నిచ్చే ఔషధం ఎందుకు?

★ఆరోగ్యసిద్ధి పదిలం చేయుటకు,
★పోయిన ఆరోగ్యం సంపూర్ణముగా పొందుటకు,
★శక్తివంతునిగాతయారుచేయుటకు

మానవశరీరం యంత్రమువంటిది. యంత్రము సరిగా పనిచేయుటకు ఆవిరి, వేడిమి, చమురు అవశ్యం కావాలి-

అదేమాదిరిగా, శరీరారోగ్యానికి వాత, పిత్త, కఫములు అవసరం. మనుషుల్లో ఇవి ఉండటమే... జీవితం.

సరిగా లేకుండటమే...మరణం-



నవరత్న కల్ప

వాడండి కనుగొన్నవారు: కవిరాజ్ పండిత్

దుర్గాదత్ శర్మ

వజ్రములు, మాణిక్యములు, ముత్యములు, పగడములు, పచ్చలు, గోమేధికములు, నీలమణులు, నీలమణులు, యీ తొమ్మిది విలువగల రాళ్ళు కలసినది-

అన్ని విధములైన జబ్బులకు ఉపయోగపడునది- పుష్టినిచ్చుటలో సాటిలేని ఆదర్శమైన ఔషధము-

★వాత, పిత్త, కఫములు సరియైన పద్ధతిలో పెట్టుటకు-
★చెడిన ఆరోగ్యాన్ని చక్కబరుచుటకు
★కోలుపోయిన జవసత్త్వములను తిరిగి పొందుటకు-
ఉచిత లిటరేచరుకు వ్రాయండి-

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)
Grams, Navaratna.

హేవళంబి సం॥ వైశాఖ బు॥ ౬ పూర్తి. ఉదా. సా. 4 10
రా. వ. 8-37 మొ॥ 10 24 వరకు.
త్రిదిన్నుల్.
శాలివాహనశకము తేది. (29-2-1879)
మే 20 బు॥ సప్తమి సోమవారము
ఉ. 7-8 శ్రవ రా. 6 49 రా. వ. 11-18 మొ, 1-6 వరకు.
శాలివాహనశకము తేది: (30-2-1879)

సిద్ధంకండి

ఎవడు ఓటికను వ్రదర్శించగలడో, ధైర్యగుణ సంపన్నుడెవడో వానికే ఈశ్వరుని ఆశీర్వాదము లభించును. అందువలన ఈ సంవత్సరముచేసే వసంతచేస్తూ ముందుకుగూడా పనికి భూదాన కార్యకర్తలు తయారుగావలెను.

—వినోబా.

గోలకొండ పత్రిక
లోన్ నెం. 3280
1957 మే 19
ఆదివారము

ఆదర్శ నిర్ణయము

రెండు రోజుల క్రింద వార్తాపత్రికలలో ప్రకటితమైన సమాచారము వలన ప్రభుత్వ వృత్తాలలోను, ఉద్యోగాలకు సంబంధించిన రిజర్వుల లోను, కుల, మత, వర్గాలకు సంబంధించిన వివరాలను అన్నింటిని తొలగించుటకు పంజాబు మంత్రివర్గము నిర్ణయించినట్లు తెలియుచున్నది. ఇక ముందు వివిధ శాఖలలో వినియోగించు అన్ని పత్రాలలోను యీ అంశాలు తొలగించబడగలవని తెలియుచున్నది. పంజాబు ప్రభుత్వము చేసిన యీ నిర్ణయము ఆదర్శప్రాయ మైనది.

మన లక్ష్యము కుల, మత, వర్గ రహితమైన సామ్యవాద సమాజ స్థాపనము. ఇందుకు అనుగుణముగా మన విధానాలు రూపొందించబడుట అవసరము. శేషము శాగితాలమీద కుల, మత, వర్గ రహితమైన సామ్యవాద సమాజ స్థాపనము మన ఆదర్శమని వ్రాసికొనినంత మాత్రాన ఒలిపడుతుంది యేమియు లేదు. ఈ ఆదర్శమును అక్షరాల అమలుపరచుట కొరకు మనము కృషి చేయవలసియున్నది.

కుల, మత, వర్గ రహిత సమాజ స్థాపనను గూర్చి మనము యెన్ని గంభీరోపన్యాసాలు గావించినప్పటికిని, యెన్ని వ్యాసాలు వ్రాసినప్పటికిని అందుకు అనుగుణమయిన భావ పరివర్తనము దేశములో కలుగనంతవరకు, అందుకు కావలసిన రీతిగా మన విధానాలను రూపొందించు కొననంత వరకు, నేతి బీరకాయలోని నేయి వలెనే మన ప్రకటనలలోని ఆదర్శాలు ఉండగలవు. ఈ దృక్పథముతో పరిశీలించినప్పుడు ప్రస్తుత పంజాబు మంత్రివర్గ నిర్ణయము పరిస్థితులు విషమించకముం దేచేసిన సముచితమైన నిర్ణయమని వెల్లడి యగుచున్నది.

వేదికలమీద, పత్రికలలో మనము యెన్ని సిద్ధాంతాలు ప్రవచించినప్పటికిని, యెన్ని ఉద్ఘాటనలు గావించినప్పటికిని ఆచరణలో మాత్రము మనము కుల, మత, వర్గ మనస్తత్వము తొలగించుకొనలేక పోవుచున్నామని చెప్పుటకు యెన్ని దైనను నిదర్శనాలు చూపించవచ్చును. ఇటీవల యెన్ని కలలో యీ విధమైన దురభిమానాలు విపరీతముగా తలయెత్తినవని స్వయముగా ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారే హెచ్చరించి యున్నారు. ఈ కుల, మత, వర్గ తత్వాలు మన దేశాభివృద్ధికి అత్యంత ప్రమాదకరములయినవి; మన ప్రజల అభ్యుదయమునకు గొడ్డలిపెట్టువంటివి. అందుచేత యిటువంటి దురభిమానాలను తొలగించుటకు కృషిచేసి, సమాజమును యిటువంటి విచక్షణలేని రీతిగా రూపొందించ జేయుటకు దేశ నాయకులు, సంఘ సంస్కర్తలు కృషిచేయవలసి యున్నది. ఈనాటి అవసరాలలో యిది అతి ముఖ్యమైనది.

వాస్తవిక పరిస్థితిని గ్రహించి పంజాబు ప్రభుత్వము తీసికొనిన యీ చర్యను మన దేశములోని యితర రాష్ట్ర ప్రభుత్వాలు గూడ అనుసరించగలవని ఆశించుచున్నాము. కుల, మత, వర్గ విచక్షణలను నిర్మూలించి ప్రతి పౌరుడు తాను భారతీయుడనని భావించు మనస్తత్వమును కలిగియుండుట అవసరము. ఇందుకొరకు ప్రయత్నించి యీ విధమైన వాతావరణము దేశములో వ్యాపింపజేయుటకు రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వము, దేశ నాయకులు కృషిచేసి భారత జాతీయాభ్యుదయమునకు తోడ్పడగలరని ఆశించుచున్నాము.

పశ్చిమ పాకిస్థాన్ పునర్విభజన

భాషా సాంస్కృతిక ప్రాతిపదికపై జరుగాలని అభ్యర్థన

పెషావర్, మే 18

పశ్చిమ పరిస్థితులలో పాకిస్థాన్ తటస్థ రాజ్యాల కూటమిని బలపరచాలని ప్రజాసోదరులతో కూడిన బలీయమైన స్వతంత్ర విభాగాన్ని పాకిస్థాన్ అనుసరించాలని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నేషనలిస్టు పార్టీ యోర్కు యూనిటీ రోజుల ముగింపు సభ ఆహ్వాన సమితి అధ్యక్షుడు నూర్జర్ అబ్దుల్ కరీమ్ తన ప్రసంగంలో పేర్కొన్నాడు.

నేషనల్ అవామీ పార్టీ నాయకుడు స్వయం నిర్ణయాధికారాన్ని ఇస్తున్నదా అక్కడి ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా దాని భవిష్యత్తు నిర్ణయించబడాలని ఇతను అన్నాడు-

పశ్చిమ పాకిస్థాన్ ను ఒక యూనిట్‌గా చేయడాన్ని వ్యతిరేకించడం పై బలూచ్ పెషావర్ సభకాన్ని విమర్శించాడు తూర్పు-పశ్చిమ పాకిస్థాన్‌ను తిరిగి భాషా సంస్కృతిక యూనిట్లుగా పునర్విభజించాలని కోరాడు- తూర్పు తన కమంగంలో పాకిస్థాన్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల ప్రస్తావిస్తూ ఇవి పెర్పడినదాదిగా ఇంతవరకు ఎన్నికలు జరగలేదని అందువల్ల వెంటనే జనరల్ ఎన్నికలు జరగాలని కోరాడు-

జగ్‌జీవన్‌రామ్ కాలనీ

భూమిని ఇతరులకు అమ్మనివ్వరాదని సాంఘిక సంక్షేమ మంత్రికి మెమొరాండం

సికింద్రాబాదు, మే 18

జగజీవన్‌రామ్ కాలనీలో నివసిస్తున్న 500 హరిజనుల కరకట్ట సాంఘిక సంక్షేమ మంత్రి డి. సంజీవయ్యకు సమర్పించుకొనబడిన మెమొరాండంలో తమ కాలనీ భూమి యితరులకు దానిని ఒక సమాచార సంస్థకు విక్రయించబడలున్నదని కడచిన మూడు సంవత్సరముల నుండి ఈ భూమిలో 60 కుటుంబాలు ఉంటున్నాయని ఒకప్పుడు ఈ భూమి యజమాని ఇందు నివసిస్తున్నవారికి స్పష్టంగా అమ్మ అంగీకరించి ఇచ్చిన ఆ అభిప్రాయాన్ని మార్చుకొన్నారని హరిజనులకు ఈ భూమిని ఇవ్వాలని ప్రభుత్వం తోడ్పడినట్లు కాగలదని నివేదించుకొనబడినది.

నిజాం ఫర్హానా ఫోర్జరీ కేసు

మరో న్యాయ స్థానానికి మార్చుటకు నిరాకరణ

హైదరాబాద్, మే 18

డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ రాయపాటి ప్రసాద్ కోర్టునుండి నిజాం వర్సెస్ ఫోర్జరీ కేసును మరో మెజిస్ట్రేటు కోర్టుకు విచారణకై మార్చాలని మిలాన్ మేనేజింగ్ ఎడిటర్ యద్దనపూడి బ్రాహ్మణరావు జె.ఎన్. కర్నాటక పెట్టుకొన్న పిటిషన్‌ను సికింద్రాబాదు సెషన్స్ జడ్జి పరిశీలిస్తున్నారు. ఈ కేసు విచారణ త్వరలో పూర్తి చేయబడాలని జిల్లా మెజిస్ట్రేటు నిజాముద్దీన్‌గారు న్యాయంగా విచారణ చేయగల తలదగ్గానికి ఎటి ఆక్షేపణ లేదని అన్నారు.

ఆరు పి. సి. సి. ల ప్రతినిధుల సమావేశం

కార్యకలాపాల సమన్వయ పరచుటకు

బొంబాయి, మే 18

గుజరాత్, బొంబాయి, మహారాష్ట్ర, మధ్యభారత్, విదర్భ, నాగపూర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల ప్రతినిధుల సమావేశం నేటి ఉదయం యిక్కడి కాంగ్రెసు భవనంలో జరిగినది- ఇందు వివిధ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల కార్యకలాపాల సమన్వయం చేసే విషయం ఆలోచించబడినది-

ఈ సమావేశానికి మణిభాయ్ పటేల్ అధ్యక్షత వహించినది- ఇందు ఎన్. వి. పాటిల్ కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు హాజరైనారు.

ఈ ఆరు పి. సి. సి. ల అధ్యక్షులు ఒకరోజు ఆర్థికసంఘం కమిటీని విశ్వాసం చేయాలన్న పరిస్థితి మీద ఉదయపు సమావేశంలో అంగీకరించబడినది.

గోసంరక్షక మహాసభ

హాయిద్రాబాద్‌లో జూన్ 3వ వారంలో

హైదరాబాద్, మే 18

బాంబాయి రాష్ట్రం అర్థ ప్రతినిధి సభ అధ్వర్యంలో జూన్ మూడవ వారంలో గోసంరక్షణ మహాసభ జరుపబడగలదు- ఇందు మహారాష్ట్ర కర్నాటక ప్రాంతాలు దక్షిణ భారతపు ఇతర ప్రదేశాలనుండి ప్రతినిధులు పాల్గొనగలరు- ఈ మహాసభకు కనుబర్చాట్లు చేయుటకు పండిత్ సరోజ్ ప్రసాద్ అధ్యక్షతన ఒక కమిటీ విశ్వాసం చేయబడినది.

మానవ అస్తిత్వమే క్షణిక పరిస్థితుల్లో ఉన్నది

అణుఆయుధాలనుండి తరుణోపాయాన్ని ఆలోచించాలని ప్రధాని నెహ్రూ

కొలంబో, మే 18

భారత ప్రధాని నెహ్రూ కొలంబోకు చేరిన రెండు గంటలలోగానే అగ్రరాజ్యాలు జరుపుతున్న అణు హైడ్రోజన్ బాంబుల పరీక్షల ప్రస్తావించి నేడు ప్రపంచ మానవాళి అస్తిత్వానికే ఇది పెద్దప్రమాదంగా పరిణమించుతున్నదనిఅన్నారు- ప్రపంచ విధ్వంసకమైన ఈ ఆయుధాల నిషేధాన్ని లేక ఉపయోగాన్ని నూర్చి ఒక రక్షణ ఒప్పందానికి ప్రపంచ రాజ్యాలు రాగలిగినప్పటికి ప్రయోజనం లేదు. ఇట్టి ఆయుధాలనుండి మరో దుష్పరిణామాలు ప్రపంచ మానవుల మీద పడుతున్నవి- కనుక గల పైచేతులు లేక మానవ విధ్వంసశక్తులైనా ప్రపంచ మానవ స్వాతంత్ర్యం, సహకారంపై నిలువ ఇవ్వాలి అనిఅన్నారు భారత ప్రధాని-

సిలోన్ ప్రధాని తమకు ఇచ్చిన పౌర సన్మాన సందర్భంలో మాట్లాడుతూ, ఫసిఫిక్ మహాసముద్రంలోని కొన్ని దీవులలో జరపబడిన అణుబాంబు పాటవపరీక్షల ప్రస్తావించారు- ఇంగ్లాండు ప్రధాని మాక్మిలన్ ఇలా ప్రకటించారు: "ఒకదాన్ని చూచి మరొకటి అణు ఆయుధపరీక్ష అందు పోటీపడుతూ విధ్వంసకరమైన ఈ ఆయుధాల సృష్టిస్తూ పోతున్నాయి శాంతి ప్రేమలతో కూడిన అద్భుత సందేశానికి, ఇట్టి ప్రయోగాలకు చాలా వ్యతిరేకం ఉన్నది- జీవన చరిత్రలోకే వారిఅస్తిత్వానికి సంబంధించిన అదిలమైన సమస్యవిస్పదిన ఈ తరుణంలో మరొకమార్గాన్ని ధృఢపరిచిన అవసరం కాలాలేదు. మానవుడు ఎన్నో ఇబ్బందుల ఎదుర్కొంటూ ఈనాటి వరకు తనఅస్తిత్వాన్ని నిలుపుకొంటూ వస్తూన్నాడు, ఇకముందుకూడా అదే విధంగానే నిలుపుకొనగలడని అనిపిస్తోంది. ఈ విధ్వంసకర ఆయుధాల నుండి తరుణోపాయాన్ని ఆలోచించాలి."

'ధైర్యంతో కూడిన చర్య': బంకర్

కేంద్ర బడ్జెటుపై అమెరికా రాయబారి వ్యాఖ్య

బొంబాయి, మే 18

ఢిల్లీనుండి విమానంలో నేడిక్కడికి వచ్చిన ఇండియాలోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ విలేఖరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి పార్లమెంటులో ప్రతిపాదించిన బడ్జెటు చాలా "ధైర్యంతో కూడుకొన్నట్టిది" అన్నారు.

వ్యక్తిగత సంపదపన్ను ప్రణాళికను అమలు జరపాలనే ప్రభుత్వ పట్టుదల అందు వ్యక్తమవుతుంది.

వ్యక్తిగత సంపదపన్ను ప్రణాళిక చాలా పెద్దదైన సాహసోపేత కార్యక్రమమనీ, కొన్ని లుంపెందులున్నా దాన్ని అమలు జరపడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టపడిందని అన్నారు.

ఈ ప్రణాళికను అమలు జరపడంలో భారతదేశం ఎదుర్కొనే పెద్ద సమస్య విదేశాలనుండి పెట్టుబడుల అభివృద్ధి వస్తువులకు అవసరమైన విదేశీ ఎక్స్ఛేంజి, ఈ నెలలో వాషింగ్టన్‌లో జరిగే అమెరికా విదేశాంగ శాఖ చర్చలలో ఈ ప్రణాళిక అవసరాలని అడుగుతోవడానికి ఇండియాకు ఎక్కువ ఆర్థికసహాయం చేసే ప్రశ్న ప్రముఖ స్థానాన్ని వహించిందన్నారు.

కాను నదిపై నీటిపారుదల చేసిన కాన్పిరోజాంకే వాషింగ్టన్ చర్చలలో విశేషం ఏమీలేదని అనుకున్నారు. అమెరికా రోం, బ్రజిల్ మీదుగా అమెరికా వెళ్ళి ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపి జూన్ 7వ తేదీన న్యూఢిల్లీకి తిరిగి వస్తారు.

ఆంధ్ర రైతులకు గిట్టుబాటయ్యే ధరలు ఉండాలి

ధరల పెరుగుదలపై ఆందోళన మానితే పరిస్థితులు అవే కుదుటపడుతాయని వ్యవసాయ మంత్రి

హైదరాబాద్, మే 18

ధరలు పెరుగుతున్నాయనే ఆందోళనను మానుకుంటే పరిస్థితులు వాటంతటవే కొద్ది కాలంలో స్థిమితపడుతాయని వ్యవసాయమంత్రి పి. తిమ్మారెడ్డి గారన్నారు.

గత సాయంత్రం స్టేట్‌లీ కరల్స్ హైస్కూలు కాంపౌండులో కంటల్ హోటలలో కలిసిన బారికి ముఖ్యమంత్రిచే బహుమతులు పంచిపెట్టబడినసమయంలో వ్యవసాయమంత్రి మాట్లాడుతూ ఉత్పత్తులు పెరగాలంటే నూనెపైకి కన్నులు తీసికేసి, ఎలక్ట్రిసిటీ కన్నులేటుకు తగ్గించాలన్నారు. ఇట్టి మిషనరీయింత్రులు రైతులకు లాభదాయకమై వ్యవసాయం అభివృద్ధికి దోహదకరం కాగలవని సూచించారు.

శ్రీ తిమ్మారెడ్డి ధరలు పెరుగుతున్నాయనే ఆందోళనను ప్రస్తావించి రైతులకు వారి ఉత్పత్తులకు గిట్టుబాటయ్యే ధరలు ఉండాలనీ, లేనిచో వారు నష్టపడగలరనీ అభిప్రాయపడినారు. "ఆంధ్రరైతులు వ్యవసాయములో అభివృద్ధికరమైన విధానాలు అనుసరించుట ద్వారా భారతదేశములో ప్రముఖస్థానాన్ని ఆక్రమించి ఉన్నారు ఉత్తరాదివారికన్నా వీరే మంచి రైతులుగా భాసిస్తున్నారు. కొత్తపద్ధతులు అందరికన్నా రెండు నెలల కనక హైదరాబాద్ నగరానికి కరువుఅంటూ ఉండకోడు అనుకరువు అంటూ యెక్కడా ఉండబోదు. కాకపోతే అందోళనల స్వభావంకారై సృష్టిస్తూ ఉంటారు" అని వీరు అన్నారు.

వ్యవసాయమంత్రి ఇచ్చిన రైతులు ఉత్పత్తిచేస్తున్న దానికన్నా రెండింతలు పండిస్తే అందరికీ బాగా ఆహారంలభించగలదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ప్రధాన కార్యదర్శి కొలిచలమ నీ కొలిచలమగారిలో విద్యుల్లక్షలనున్నుల ఆహార ధాన్యంగరిష్ఠత్పత్తిని అందు పన్నుట్లు, రెండవ ప్రణాళికలో ఈ లక్ష్యం ఉన్నుల ఆ ధాన్యాన్ని పండించాలని కోరారు.

ఆంధ్రలో ప్రీ యూనివర్సిటీ కోర్సు

ఈ విద్యా సంవత్సరంనుండి అమలు

హైదరాబాదు, మే 18

వచ్చే విద్యా సంవత్సరం జూన్ 1957 నుండి ఆంధ్రప్రదేశ్‌లో ప్రీ యూనివర్సిటీ కోర్సు ప్రవేశపెట్టబడగలదు- తెలంగాణాలో ప్రీయూనివర్సిటీకోర్సు గత విద్యా సంవత్సరంలోనే ప్రవేశపెట్టబడినది.

ఈ సంవత్సరంనుండి అరవపారం పరీక్ష హిందీ నిర్బంధ పరీక్షయుంగా విస్తరించబడగలదని విద్యామంత్రి ఎన్. వి. పట్టాభి రామారావు తెలిపారు. ఇప్పుడు హిందీ సెకండ్‌ఫారంనుండి ప్రవేశపెట్టబడినది. నిర్బంధ పరీక్షయంగా ఉన్నది.

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరేట్ నుండి సాంకేతిక విద్యను వేరుచేయుట కు ప్రభుత్వం నిర్ణయించిందని వీరు అన్నారు. దీనివల్ల డైరెక్టరేట్ విస్తరింపబడగలదని తెలిపారు-

వార్ధాలో ఘోరమైన అగ్నిప్రమాదం

రు- 2 లక్షల ఆస్తినష్టం

వార్ధా, మే 17

నిన్న రాత్రి వార్ధాలో సంభవించిన ఘోరమయిన అగ్నిప్రమాదంలో నాలుగుపూరిళ్లు కాలిపోయి, పెత్తం రు- 2 లక్షల విలువైన ఆస్తి నష్టమయినది-

నాగపూర్‌నుండి, పుల్గాన్ నుండి అగ్నిమాపక దళాలు వచ్చి చాలా గంటల ప్రయత్నంతో మంటల్ని అర్పివేసినవి-

తాంబూల సేవన ఫలితం

హైదరాబాదు, మే 18

కాలుమండి కాంబూలం తినడం ఫ్యాషను అనుకుంటారు. మరికొందరు పెద్దలు ఎర్రబారితే అందమొస్తుందనే భావంతో తినుకుంటారు. అసలుకు కాంబూలం తినడం ఇందుకు కాదు.

ఆహారం స్వీకరించిన పెంటనే కడుపుబ్బరిస్తుంటుంది. ఆ బ్బరాన్ని నివారించేస్తుంది. అందువలన ఆహారం జీర్ణంకాదు. ప్రేగులు అజీర్ణంపడుతుంది. అందువలన వృద్ధిలోనున్న శ్లేష్మాన్ని కరిగిపోయేలా చేస్తుంది. కడుపు (కారం), కడుపు రసములు శ్లేష్మహారములైనవి. భోజనానంతరం వేసుకొనే తమలపాకులు, పొగాకుకర్రలు, కర్పూరము, అవంగములు, జాజికాయలు, మున్నగు పరిమళ ద్రవ్యములు శ్లేష్మాన్ని హరింపజేయును. అందువలన అజీర్ణము నివృత్తమౌతుంది. పరిమళాయా మున్నగు జ్యాధులుదరిచేరకుండును. అయితే యీ కాంబూలము భోజనానంతరమే తినవలయునుగాని యిష్టమొచ్చినట్లు తినకూడదు. కాంబూలం ఆహారాన్ని పరిపక్వపరిచేస్తుంది. పరిపక్వపరుస్తుంది. క్రిమిహరం గానిస్తుంది.

వరంగల్ ఆయుర్వేద కళాశాల

విరాళాల సేకరణకై కమిటి ఏర్పాటు

[సూ. వి.]

వరంగల్, మే 16

అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల స్థాపనకై విరాళాల వాగ్దానాలు చేసిన ప్రముఖులు రు. 10 వేలు వాగ్దానంచేసిన శుభశాంకర సంఘము 15 వేలు వాగ్దానం చేసిన వరంగల్ జిల్లాకోర్టు, ఇంకా ప్రభుత్వగ్రాంటు 20 వేలూ, వెల్లింబడబడనందున గడచిన సంవత్సరం ఆయుర్వేద కళాశాల పాలకవర్గము ఎదుర్కొనవలసిన పచ్చిక ఆర్థిక ఇబ్బందులనుచ్చకళాశాలపాలకవర్గ సర్వసభ్య సమావేశం పర్యవసించినది.

ఈనమావేశం కాష్ట్ర ఆయుర్వేద శాఖ ప్రత్యేకోద్యోగి శ్రీ మలుగు విశ్వేశ్వరశాస్త్రి అధ్యక్షతలో జరిగి నందిగామవారి అధ్యక్షతన జరిగింది.

కళాశాల రెండవ సంవత్సరం కోర్సులో విద్యార్థులకు ఇవ్వాల్సిన పరీక్షణ శిక్షణ వీలుగా కళాశాలకు ప్రక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో కాటు మహాత్మా గాంధి స్మారక ఆసుపత్రిలోని ఆయుర్వేద విభాగాన్ని కళాశాల భవనానికి సమీపానగల పాత పోస్టాఫీసు భవనానికి తర్లించుటకు ప్రభుత్వాన్ని కోరాలన్న ప్రతిపాదన చేయబడినది. శ్రీ యం. ఎస్. రాజలింగంగారి చేతి తర్వాత కావలసిన విరాళాలను వాగ్దానం చేసినవారినుండి, తమతమ సుండివసూలుచేయుటకు త్రియతులు డా॥ జి. నరసింహారావు, రామానుజాచారి, సుందరమూర్తి, భండారి కాంతయ్య, ఛాగంటి శాస్త్రులింగశాస్త్రిగార్లతో ఒక కమిటీ నిర్వరక బడినది-

సూచన కార్యదర్శులు ఎన్నుకొనడానికి తగు నిబంధనావళి రూపొందించబడనందున ప్రస్తుత కమిటీయే ఉండాలని శ్రీ కె. లక్ష్మీనారాయణ అభ్యర్థించగా దేవుగా అపైన కార్యనిర్వహణలో తోడ్పడడానికి మరి ముగ్గురు సభ్యులను ఎన్నుకొనే అధికారం అధ్యక్షులకిస్తూ కమిటీ తీర్మానించినది.

నల్లగొండ జిల్లా రైతాంగ విద్యాలయం

డా॥ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవము

ఆలేరు, మే 16

15-5-57 సాయంత్రము 8 గంటలకు ఆలేరు గ్రామములో విద్యాలయ తరగతులను మాదేశముంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రారంభించారు. తొలుత శ్రీ కడ్డంపల్లి రాజారాం రెడ్డి ఎం. ఎల్. ఎ (జేపరగాండ) అధ్యక్షత సభలో చదువు- శ్రీ కె. సత్యనారాయణ ప్రార్థనతో సమావేశము ప్రారంభమైనది- శ్రీ రాం తిరెడ్డి అధ్యక్షులను సభికులకు పరిచయం చేశారు.

శ్రీ కడ్డంపల్లి రాజారాం రెడ్డి మాట్లాడుతూ ప్రజారంగములో జరగవేసే ప్రతి కార్యక్రమము రాజకీయము పరిజ్ఞానము మరియు శిక్షణ కాలాలు అవసరమని, ప్రతిగ్రామము వ్యక్తి ఇట్టి విజ్ఞానమును కలిగియుండే దేశానికి కాలం త్వరితగతిన అన్నారు.

రాష్ట్ర యం. చెన్నారెడ్డి గారు తన ప్రసంగంలో యిలా అన్నారు: "నిర్వాసితులు ఒకపెద్ద సమస్యను కలిగిస్తారు. ఆకార్య ఎన్. జి-రంగా గారి రైతాంగ విద్యాలయాలలో కాలేజియ శాఖలలో శిక్షణపొందిన అనేకులు రాజకీయ లభించినది. రంగాగారి కరగతులు చాలా ఉత్తమస్థాయిలో నిర్వహిస్తూ వచ్చారు- ఈ తరగతులకు వచ్చిన వారు 15 రోజులపాటు ప్రశిక్షణ, విజ్ఞానాన్ని సంపాదించుకొనే అవకాశాన్ని కల్పించడంతో, సమాజ సహకార రంగంలో వ్యవహరిస్తారని నా నమ్మకం సూ- 1947కు పూర్వము నమ్మకస్థులు, నమ్మిన సమస్యలు చేసు. 47, 57కు చాలా తేడాయున్నది- చీకటిలోనుండి పూర్తిగా పోగొట్టబడక పోయినా తగ్గించగలిగాము. ఉత్పత్తిని పెంచుకోగలిగాము- అన్నిరంగాలలో విజయాన్ని సాధించాము- ఇక దేశములో రాజకీయ స్థానాలు లేవు- ప్రజాస్వామ్యపద్ధతి, రాజకీయ పరిపక్వత, రాజకీయ పరిజ్ఞానం ఈ రాష్ట్రంలో ఆదర్శప్రాయం కావాలి. ప్రజా రంగానికి అవకాశము చేసిన వారు పుణ్యాత్ములు- దేవాలయాలు, వైద్యశాలలు ఎక్కడ నిర్మించినా రాజకీయాలు కూడ అంత పవిత్రమయినవే. ఈ రంగంలో పనిచేసే మీరు అంతపవిత్రతతో దేశానికి పరిపాలన సాధనకోసం కృషిచేయండి. ప్రజా సమస్యల పరిష్కారముకొరకు అవసరమయితే త్రిభుత్వంతో పోరాటానికైనా కాంగ్రెసు కార్యకర్తలు వెనుకంజ వేయకూడదు. ఈ విద్యాలయ విషయానికి ప్రాంతీయ నాయకులు, కవితరు అందరు సహకరించాలి-"

యువకర్షక నాయకులైన శ్రీ వి. రామలింగారెడ్డి విద్యాలయ ఉద్దేశ్యాలు, నిర్వాహకుల సాధక బాధకాలు, ప్రజాస్వామ్యంలో రైతుల పాత్ర, గ్రామీణ సమస్యలు, భూమి తరిస్కారమార్గాలు గురించి విపులంగా మాట్లాడారు.

శ్రీ వేకూరు కాశయ్య మాట్లాడుతూ- శ్రీ జి. వి- రెడ్డి, శ్రీ నారాయణరెడ్డి, శ్రీ వెంకట్రామారెడ్డి తరగతులు విజయవంతముగా జరుగుతున్న విధానాన్ని వివరించారు. శ్రీ బుడాలు జగన్నాథరావు కృతజ్ఞతా సమర్పణతో సభముగిసినది. తర్వాత "శాంతి" దర్శనం వారు ప్రాయోగిక జ్ఞాన కథ చెప్పారు.

ఇనుపరాయి, గనికూలి ఒకరి మరణం, మరొకరికి గాయాలు

మానుకోట, మే 18

మానుకోటకు పశ్చిమ దిక్కుగా మరగల బయ్యారం గ్రామ సమీపములో యినుపరాయి, గనికూలి కాలిజ్వయ్య అను 22 సంవత్సరముల వయస్కుడగల అతను పొటనే మరణించెను. మరొకనికి చేయివిరిగి తలకుగాయాలు బలమైన దెబ్బలు తగిలినవి. ఇతను మానుకోట ఆస్పత్రిలో చేర్పబడినాడు.

కళలపట్ల ఆంధ్రుల అధోగతి

తక్షణమే సంగీతనాటక అకాడమీ శాఖ నెలకొల్పాలి

శ్రీ ఎం. ఎస్. రామాచారి

లలితకళలనుగూర్చి, ముఖ్యముగా నాటక కళలనుగూర్చి యిప్పటికి ఎన్నో పరిషత్తులు, కళా సమితులూ, పెద్దల గంభీరోపన్యాసాలు, బ్రహ్మాండమైన రచనలు, వాటిపై అనేక తర్జన భర్జనలు జరిగాయి; జరుగుతున్నాయి.

ఆంధ్ర నాటకరంగం వెనుకపడిపోతోందనీ, యిలాగే అశ్రద్ధ చేస్తే ఆంధ్రులు అధోగతిపాలౌతారనే విషయంలో ఎవరికీ అభిప్రాయ భేదాలు లేవు

అయితే ఎక్కడుంది యీ కిటుకు ఎవరు దీనికి కారకులు, ఏవిధంగా యీ పతనమునుంచి తప్పించడము మున్నగు విషయాలు గమనించవలసివుంది

సానుభూతి-ప్రశంసలు

ఆంధ్రదేశ ప్రభుత్వము కళలపట్ల తన ప్రోత్సాహమిస్తుందని ఆంధ్రులందరూ ఎంతో ఆశపెట్టుకున్నారు కాని- యీమధ్య జరిగిన కళాప్రదర్శన సమావేశాలలో మన ముఖ్యమంత్రి మున్నగు వారలు-కళలపట్ల ఎవరికీ ఎట్టి అభిప్రాయ భేదాలు లేవనీ, కాని, ఆ ప్రోత్సాహం శ్రద్ధ బాధ్యత మున్నగునవి ప్రభుత్వంనుంచికన్న ప్రజలనుంచే రావాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు అంటే-కళా ప్రోత్సాహ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం సానుభూతి, ప్రశంసలు తప్ప యింకేమీ లేవని స్పష్టము అయింది ఇన్నాళ్ళుగా ఆంధ్ర ప్రభుత్వంమీద ఆంధ్రులు పెట్టుకున్న ఆశలన్నీ కళల విషయంలో [illegible] అయ్యాయి.

నాటక అకాడమీ

[illegible] నాటక [illegible] వస్త్రాలు [illegible] నాలుగు [illegible] ప్రభుత్వాలద్వారా నెలలోచించి [illegible] వాటికి తగు ఆర్థికపుష్టిని [illegible] వాటిద్వారా కళా [illegible] వ్యక్తులను ప్రోత్సహించడము జరుగుతోంది.

కాని-అదేమి దురదృష్టమో, ఆంధ్రలో సంగీత నాటక అకాడమి శాఖ యింతవరకూ నెలకొల్పబడలేదు. "అన్నిరాష్ట్రాలు సంగీత నాటక అకాడమీ కళానంస్థానికి శాఖలు ఏర్పాటు చేసుకొని కేంద్ర సహాయాన్ని వినియోగించుకుంటుంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇంతవరకు ఏర్పడకపోవడం విచారంగా వుంది" అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నారుగారు యీమధ్య వెల్లడించారు ఈ నందర్భంలో రాజమన్నారుగారువలుసార్లు శ్రీ చెరువాడ గోపాలరెడ్డిగారితో చెప్పారు. వారు ము సాయి దా నిబంధనావళి అడగ్గా రాజమన్నారుగారు పంపారు ఇంత జరిగినా పనిమాత్రం యింతవరకూ జరగలేదు.

స్థానికప్రభుత్వం కళలపట్ల సానుభూతి ప్రశంసలు చూపిస్తున్నా, కేంద్రప్రభుత్వం యిస్తామన్న సహాయాన్నిగూడా ఎందుచేత స్వీకరించటంలేదో తెలియకుండా వుంది ?

ఆంధ్రలో సంగీత నాటక అకాడమీశాఖ పెట్టేందుకు అర్హత లేదా?

ఆంధ్రలో కేంద్రశాఖను నిర్వహించే పథకాలు లేవా?

పరిపాలనాకారణాలవలన కళలపట్ల ఆంధ్రులకీ అధోగతి సంభవిస్తోందా?

రాఘవ కళోత్సవాలు

ఈమధ్య విజయనగరంలో జరిగిన రాఘవ నాటక కళోత్సవాలకు అధ్యక్షత వహించిన "పద్మశ్రీ" స్థానం నరసింహారావుగారు- "నేడు ప్రభుత్వం నాటక కళను గుర్తించింది సంగీత నాటక పరిషత్తు నెలకొల్పి లక్షలకొలది ధనాన్ని కళోద్ధరణకి వినియోగిస్తున్నారు. లోగడ యీపరిషత్తు మనకు యాభై వేల రూపాయలు కేటాయించినా ఆ సహాయాన్ని సక్రమంగా ఉపయోగించారు ఆంధ్రలో లేకపోవడంవలన ఆ ధనాన్ని మద్రాసువారు వాడుకున్నారు. నేటికయినా ఆంధ్ర నాటక రంగం మేల్కొని ప్రభుత్వ సహాయాన్ని పొందే అర్హత సంపాదించాలి" అన్నారు

'నటకౌస్తుభ' 'నటశేఖర', 'పద్మశ్రీ' బిరుదాంకితులు స్థానం నరసింహారావుగారేనా యీమాటలు అన్నది అని ఆశ్చర్యం కలుగుతుంది త్వరలోనే షష్టిపూర్తి అవడానికి సిద్ధంగావున్నవారు, యిప్పటికి నాటకరంగానుభవం సుమారు నలభై సంవత్సరాలు వుంటుంది. వారు ఎరుగని సంస్థగాని వ్యక్తిగాని పరిషత్తుగాని లేదనడంలో అతిశయోక్తి లేదు

ఎన్నో పరిషత్తులతో సంబంధం వున్నవారు ఎన్నో మహోపన్యాసాలు కళలపై యిచ్చినవారు అందెందుకు- కళకే తమ జీవితాన్ని అర్పించినవారు అర్పిస్తున్నవారు

అట్టివీరికి- సంగీత నాటక అకాడమీవారు యాభైవేల రూపాయలు కేటాయించారన్న సంగతి ఈమధ్యనే తెలిసిందా? అకాడమీవారు ఆకేటాయింపు ఏది రహస్యంగా చేయకోదే!

ఆ సహాయాన్ని సక్రమముగా అడిగేవారు ఆంధ్రలో లేరా? మరి వీరంతా ఏమయ్యారు? నాటకకళకు జీవితాల్ని అర్పిస్తున్న 'పద్మశ్రీ' యితర 'శ్రీ' వారలంతా ఎందుకు యింత అశ్రద్ధగావున్నారు

వ్యక్తులేగాక- యీ పరిషత్తులు కళాసంస్థలూ లెఖలేనన్నివున్నాయే- యివన్నీ ఏమయ్యాయి?

ఆంధ్ర నాటక రంగం

నేటికయినా ఆంధ్రనాటకరంగం మేల్కొనాలని అంటారే-

అది యిన్నాళ్ళు ఎందుకు యింతగా నిద్రపోతోంది?

నిద్రపోతోంది అని తెలుస్తే, యిప్పుడు దాన్ని మేల్కొలిపేదెవరు ?

తీగ్గా- దాన్ని మేల్కొలిపితే-లేస్తే, దానికి ప్రభుత్వ సహాయం పొందే అర్హత వుందా? అసలు ఆ అర్హతలు ఏమిటి?

పైవాటన్నిటికీ 'పద్మశ్రీ' వారే సమాధానము చెప్పి కార్యాచరణకై తగుదర్యాలు తీసుకోవాలనే మా హెచ్చరిక

ఆంధ్ర నాటక కళాపరిషత్తు

ఆంధ్రలో యీ పరిషత్తు అనాదినుంచేవుంది ఇందులో కళాక్షేత్రులు, హేమాహేమీలు వున్నారు ఇంత మందివుండీ పరిషత్తుపేరిట సంవత్సరానికి ఒకసారి వార్షికోత్సవాలను మాత్రమే జరుపుకుంటోంది ఇక-యీ పరిషత్తులో అనేకరాజకీయాలు వున్నాయనీ, అందుకే యిది కళల పట్ల అనుకున్నంత పని చేయలేకపోతోందనీ సంగతి అందరికీ తెలిసిపోయింది ఈ పరిషత్తు కలాపాల విషయం పెరుమాళ్ళకెరుక

ఇదేగాక- ప్రతిచోటా కళోత్సవాలు జరుపుకుంటూ, ప్రదర్శనాలు యిస్తూవున్న పరిషత్తులు ఎన్నో వున్నాయి

అధోగతి ?

చెప్పుకోతగ్గ కళావేత్తలు, పరిషత్తులు, సంస్థలు యిన్నివుండికూడా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సహాయాన్ని ఆంధ్రులు పొందకపోవడంవలన మనకు అధోగతిగాక, మరేమిటి ?

అన్ని రాష్ట్రాలవారు సంగీత నాటక అకాడమీ శాఖలు ఏర్పాటు చేసుకుంటే ఆ అదృష్టం మన ఆంధ్రులకి లేకపోవడం అధోగతిగాక మరేమిటి ?

కళాభిమాని అయిన శ్రీ చెరువాడ గోపాలరెడ్డిగారే యీ విషయంలో పలుసార్లు రాజమన్నారుగారు అడిగినా తగుచర్య తీసుకోకపోవడంమన అధోగతిగాక మరేమిటి?

ముక్తి మార్గం?

నాటక కళపట్ల ఆంధ్రులు పేరు ప్రఖ్యాతులు గడించారు

భారత ప్రభుత్వము చే ప్రప్రథమముగా భారత దేశం మొత్తంమీద 'పద్మశ్రీ' బిరుదు వచ్చింది మన ఆంధ్రుడికే

భారతరాజధాని నగరంలో చేనేత పరిశ్రమ

డాక్టర్ వి. ఆర్, సేఠ్

లలితకళలు, చేతివృత్తులకు ఢిల్లీ నగరం పౌరాణికకాలంనుంచీ పట్టుగొమ్మఅనేది సుప్రసిద్ధం- దీర్ఘకాలం ఢిల్లీనగరం రాజులకు, సార్వభౌములకు నిలయంకావడంవల్ల నిపుణులైన చేతివనివారిని ఢిల్లీ ఎక్కువగా ఆకర్షించింది- ఇప్పటికీ దంతపునగీసీపని, చిత్రకళ పెండిలంగారాలతోనగలు అల్లికపని, అలంకరణసామగ్రి,ఇత్తడి సామగ్రి తయారవుతున్నాయి

నూలు వస్త్రోలఉత్పత్తి విషయంలో 1903 వ సంవత్సరపు నిడేదికలో యీ క్రిందివిధంగాఉంది. "పంజాబ్‌రాష్ట్రానికి కావలసినమజ్లీసులు ఎక్కువగా ఢిల్లీలో తయారయేవి- కొంతవరకూ అవిరోటర్‌లో కూడా తయారవుతున్నాయి- నూలు వస్త్రాలపరిశ్రమ చిన్నదివున్నదిస్థానికంగా తయారయ్యేదువప్పట్లు యి తరచోట్లకు ఎగుమతి చేయబడుతున్నాయి"

రోజురోజుకూ ఫ్యాషన్లు మారిపోవడం, విదేశవస్త్రాలు, నూలు వస్త్రాలపోటీ ఒకశతాబ్దపు క్రిందటి పద్ధతిలోగాక ఆడంబరంలేనివస్త్రాల పట్ల ఆసక్తి పెరగడంవల్ల, ఈకళలు కొంతవరకూ నశించాయి.

మొగలాయి పరిపాలనలో ఢిల్లీలోని చేనేతపరిశ్రమ గరిష్ఠస్థాయి నందుకొన్నది పంధొమ్మిదవ శతాబ్దం చివరలో వస్త్రపుమిల్లులు వచ్చేవరకూ చేనేతపరిశ్రమఅత్యుచ్ఛదశలోవున్నది- ఆతర్వాత ఈపరిశ్రమ క్రమంగాక్షీణించడం ప్రారంభమైనది ద్వితీయ ప్రపంచయుద్ధ సమయంలోమాత్రం వస్త్రపుకొరత తీవ్రంగా ఏర్పడినప్పుడు ఈ అవసరాన్ని తీర్చడానికి చేనేత ఫ్యాక్టరీలు ఢిల్లీలో తిరిగి ప్రారంభమయినాయి.

ఈనాడు ఢిల్లీలో 47 చేనేత కేంద్రాలు, 27 సహకారసంఘాలు వున్నాయి- వాటిలో సుమారు 650 మగ్గాలున్నాయి.

నగరప్రాంతాలలో తయారయ్యే చేనేతవస్త్రములకు, గ్రామప్రాంతాలలో తయారయ్యేవాటికి తేడావున్నది- నగరప్రాంతాలలో మేజాబల్లలమీద వేసుకునేవస్త్రాలు,గలేబుగుడ్డలు, తెరలు, కోటుగుడ్డ, పట్టుగుడ్డ ఉత్పత్తి చేయబడుతున్నాయి- గ్రామప్రాంతాలలో దుప్పట్లు, పొట్కాగుడ్డలు, ధోవతులు తయారవుతున్నాయి.

ఢిల్లీలో చేనేతకార్మికుల సహకారసంఘాలు నెలకొల్పబడ్డాయి- చేతపరిశ్రమ వికేంద్రీకరింపబడిన పరిశ్రమలలో ఒకటికాబట్టి ఢిల్లీలో ఈపరిశ్రమ అనేకసమస్యలను ఎదుర్కొనవలసివచ్చింది- నాణ్యమైన నూలును సేకరించడం,కర్మాగారక్రియ సౌకర్యాలు, ఆధునిక ఉత్పత్తి విధానాలవిషయంలో అజ్ఞానం మొదలైనసమస్యలు వారికి ఎదురైనాయి చేనేతకార్మికులు ఆధునిక పరికరాలను గానుక్కోడానికి నిర్వహణ పెట్టుబడిని సమకూర్చుకోడానికీ, సహకార విక్రయకేంద్రాలను నెలకొల్పి క్రయవిక్రయ సౌకర్యాలను పెంపొందించడానికి ఢిల్లీపరిశ్రమల కార్మికశాఖ అనేక పథకాలను అమలుపరుస్తున్నది

నాటక రంగంమీద హావభావ ప్రకటన, నటనావిశేషానికి పేరెన్నికగన్నది మన ఆంధ్రులే

ఆంధ్రకేగాక యావద్భారతదేశమునకు,ఇతర దేశాలకుగూడ ఆంధ్ర కళలనుచాటి చిరస్మరణీయులైనవారు ఆంధ్రులే

ఆప్రతిష్ఠను బుగ్గిపాలుచేయకండి

వ్యక్తిగత ద్వేషాలకు పోటీవ్వకండి-

ఇతర రాష్ట్రాలకన్న మిన్నఅని అనిపించుకోవలసిన మనం యికనైనా ప్రకృతి సమ్యభవిష్యత్కార్యకలాపాలకి నడుం బిగించండి.

వెంటనే సంగీతనాటక అకాడమీ శాఖను ఆంధ్రలో నెలకొల్పేటట్టు చూడండి.

కేంద్ర సహాయాన్ని పొందండి

కళాప్రోత్సాహానికై సక్రమంగా ప్రవర్తించండి

బహుళజన సుబోధకమైన భాష

శ్రీ బి. బి. బోర్కర్

భాష ప్రజల సొత్తు. అయితే దానిని బహుళజన సుబోధకరముగా వుండేటట్లు మార్పు చేయవలసిన అవసరం యీనాడు ఏర్పడిందంటే భాష సామాన్య ప్రజలనుంచి ధనికుల వద్దకు వెళ్ళిపోయిందన్నమాట. అంటే, భాష అధికారము, ధనం గలవారి చేతులక్రింద బానిస అయినదన్నమాట. ఈ విధమైన మార్పు చరిత్రలో ఉదయించినప్పటినుంచీ జరుగుతున్నా, ప్రజలు తమ తమ భాషలలో సాహిత్యాన్ని సృష్టించుకొని తమ జీవిత విధానాలను తీర్చిదిద్దుకొన్నారు- అయితే, బహుళజన సుబోధకరమైన సామాన్య ప్రజల భాష అధికార పరిగణను పొందలేదు.

కొన్నిసందర్భాలలో భాష సౌందర్యానికి ముగ్ధుడై నరైన కళాకారుడు ప్రజలకు అందుబాటులో వుండే శైలిని సృష్టిస్తాడు. అట్టి సృజనాత్మక రచనలను పండితులైనవారు మొదట్లో తిరస్కరించినా, చివరకు వాటి గొప్పతనాన్ని అంగీకరించకతప్పలేదు; భారతదేశంలో ఋషిపుంగవుల విషయంలో యిది వర్తిస్తుంది అయితే కాలక్రమేణ పండితుల భాష తన ఆధ్యక్షతను ప్రకటిస్తుంది- అయితే యీ భాష నిర్జీవమైనది అనహజమైనది.

రోజులు మారాయి. అధికారం యీనాడుప్రజల హస్తగతమైంది. సాహిత్యంకూడా ప్రజల పరము కావాలి. రచయితలు తాము వ్రాసేది సామాన్య ప్రజలకు అందుబాటులో వుండడంలేదని గుర్తించారు- తమ భాష, భావప్రకటన, దృక్పథం సామాన్య ప్రజలలో ఆసక్తిని జనింప చేయలేవని రచయితలు గ్రహించారు క్రొత్త భావములు, ఆశయాలు, రచయితల మనస్సులలోవున్నా, వాటిని ప్రజలకు తెలియచెప్పలేకుండావున్నారు.

అయితే ఈనాడు రచయితలను, ప్రజలను వేరే చేసేటటువంటి ఒక అగాధం వారిమధ్య వున్నది. తన రచనలను అర్థం చేసుకోగల విషయజ్ఞానంగాని, సంస్కారముగాని ప్రజలలో కన్పించడంలేదని రచయితలు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేగాక తాము సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో రచనలు కొనసాగించాలంటే, తక్కువస్థాయిలోకి దిగజారవలసివస్తోందనికూడా రచయితలు అంటున్నారు. రచయితలు చెప్పేదానిలో అర్థంలేదని ప్రజలంటున్నారు.

ఈ సమస్య మన భారతదేశములో తీవ్రంగా వున్నది. అయితే ఇందులో ఆశ్చర్యం ఏమీ లేదు. గత శతాబ్దంలో విద్యావంతులైనవారు విదేశీయులక్రింద కొలువు చేయడంలోనే నిమగ్నులైనారు సుమారు సూటికి 90 మంది నిరక్షరాస్యులు భారతదేశానికి స్వాతంత్ర్యము రావడంతోటే పరిస్థితిలో మార్పు వచ్చింది సామాన్య ప్రజల విద్యా సాంస్కృతిక ప్రమాణాలను పెంపొందిస్తేతప్ప, తాము మనజాలమని విద్యావంతులు గుర్తించారు

ఇదొక మహాస్తర ప్రయత్నము. ఇది పూర్తికావడానికి చాలాకాలం పడుతుంది ఈలక్ష్యాన్ని సాధించడానికి

చేనేతవస్త్రాలను ప్రచారంలోకి తెచ్చి, సామాన్యప్రజలకు అందుబాటులోకి లేవడంనిమిత్తం చేనేతవస్త్రాల విక్రయశాలలకు ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నది- చేనేతవస్త్రాలపై ఆకేంద్రాలుయిస్తున్న రిబేటును భర్తీ చేయడానికి ప్రభుత్వం ధనాన్ని ఆకేంద్రాలకు యిస్తున్నది- గత మూడునంవత్సరాలలోనురిబేటు క్రింద 11,200 రూపాయలు యివ్వబడ్డాయి- సహకారం రంగంలోకి రాని చేనేతఫ్యాక్టరీలకు 1954 వ సంవత్సరపు చిన్నరకం పరిశ్రమల నిబంధనావళిక్రింద చేనేత పారిశ్రామికులకు దీర్ఘకాలికఋణాలు యివ్వబడుతున్నాయి- ఇప్పటివరకూ 13 చేనేతఫ్యాక్టరీలకు 52,900 రూపాయలు ఋణంగా యివ్వబడ్డాయి- చేనేతకార్మికుల సహకారసంఘాలు 1956-57 లో 1.9 లక్షల రూపాయలు విలువగలవస్త్రాలను ఉత్పత్తి చేశాయి

నేటి కన్నడ కథా సాహిత్యం

శ్రీ ఎ. ఎన్. కృష్ణారావు

గతనెల అయిదవ తేదినుంచి 7 వ తేదివరకూ న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ ఆకాశవాణి సాహిత్య గోష్ఠిలో కన్నడ కల్పనా సాహిత్యాన్ని సమీక్షిస్తూ శ్రీ ఎ-ఎన్-కృష్ణారావుగారు యీ క్రింది వ్యాసాన్ని చదివారు

నేటి మనకల్పనా సాహిత్యం బ్రిటిషువారినుంచి మనకు వారసత్వంగా లభించినదేఅని చెప్పవచ్చును గతశతాబ్దపు ప్రారంభంలో బ్రిటిషు నాగరికతా ప్రభావం వంగదేశంపై ప్రసరించడంలో, అక్కడే నేటికాల్పనిక సాహిత్యానికి బీజాంకురాలు వెలిసాయి-బంకించంద్ర ఛటర్జీ భారతసాహిత్య చరిత్రలోనే ఒక నూతనాధ్యాయాన్ని సృష్టించారు- ఆయన పిలుపునందుకుని ఆంధ్రలో కందుకూరి వీరేశలింగంపంతులు, మహారాష్ట్రంలో హరినారాయణ్ ఆప్టే, మైసూరులో బి- వెంకటాచార్ కల్పనా సాహిత్యానికి మెరుగులుదిద్దారు.

ఈశతాబ్దం మొదటి రెండుదశాబ్దాలలోనూ, వెంకటాచార్ గంగానాథ్‌ల అనువాదాలు అనేకం ప్రచురితమయ్యాయి- ద్వితీయదశాబ్దపు చివరిరోజుల్లోనే మౌలికరచనలు వెలువడ్డాయి- గుళానది, పుత్తన్న, కేరూర్ వాసుదేవాచార్య మొదలైనవారు యీమౌలిక రచనలు సాగించారు- పుత్తన్నరచించిన "మాదిద్దుళ్ళో మారయ" (పుక్కిటాటకు చెప్పుదెబ్బ) అన్నరచన ఎంతోసుప్రసిద్ధమైనది.

ఇప్పుడు నవలలుగా పరిగణింపబడుతున్న సాహిత్యం కన్నడప్రజలకు కొత్తేఅయినా వారికిపూర్తిగా నవలాసాహిత్యం లేదని చెప్పడానికి వీలులేదు- ఎంతో ఉదాత్తంగానూ, సరళభాషలోనూ కథలను నడిపించుకుపోగల సమర్థులు కన్నడ రచయితలలో ఉన్నారు.

నిజానికి, కన్నడకల్పనా సాహిత్యాన్ని మూడుభాగాలుగా విభజించవచ్చును.

1. పురాణయుగం,
2. పునరుజ్జీవనయుగం,
3. ఆధునికయుగం

పురాణయుగంలో వెలువడిన రచనలన్నీ మతప్రధానమైనవి. మతసమ్మతాలకూ, మతతత్వాలకూ ప్రాధాన్యమిచ్చేవి.

పునరుజ్జీవనయుగంలో వెలువడిన రచనలు పూర్వపురచనలకూ అనేక విధాల భిన్నమైనవి- ఈయుగంలో రచనావ్యాసంగాన్ని కొనసాగించిన వారు తమసృజనాత్మకశక్తిని నైతిక సూత్ర ప్రచారానికి వినియోగించుకునేవారు- పెంపునారాయణ రచించిన ముద్రమంజూష (1823) ను ఇందుకు ఒకఉదాహరణగా పేర్కొనవచ్చును.

సాహిత్యాన్ని ప్రచార సాధనంగాకాక, జీవితాన్నిగురించీ, జీవితసమస్యలనుగురించీ వాస్తవికంగా చర్చించే సాధనంగా ఉపయోగించేందుకు ఆధునికులు కృషిసలిపారు

పురాణయుగంలో వెలువడిన సాహిత్యంలో మరొక లోపంకూడా ఉంది- జీవితయాత్రలో సాధారణంగా ఎదుర్కోవలసివచ్చే సాంఘిక సమస్యల ప్రస్తావ్తిఅందులో కనపించలేదు జీవితసమస్యలకంటే వారు మతవిషయాలకే ఎక్కువప్రాధాన్యమిచ్చారు- ధార్మిక తత్వాలనుంచి సాహిత్యాన్ని విముక్తిచేయవలసిన బాధ్యత ఆధునికులపైపడింది

ఆధునిక రచయితలలో మొదటివారైనపుత్తిగారూర్ వెంకటాచార్య ప్రభృతులు తమరచనలలో జీవితాన్ని ప్రతిబింబింపచేశారు- అయితే వారి రచనలు వారునివసించే సమాజపరిధులు దాటిపోనందున, వాటిలో జీవితసమస్యలు పూర్తిగానూ, స్వేచ్ఛగానూ చర్చింపబడలేదు

మూడవదశాబ్దంలో సాహిత్యరంగంలోకివచ్చిన కరంత్ అనాకూర్చిలు నూతనపద్ధతులలో రచనావ్యాసంగాన్ని కొనసాగించి తమ కృతులకు శాశ్వతప్రాముఖ్యాన్ని సంపాదించిపెట్టారు. కరంత్ సామాన్యప్రజల వ్యవహారభాషలో అత్యంతసహజంగా రచనలుచేశారు.

జాతీయజీవనానికీ, సాంఘిక జీవితానికీ సంబంధించిన సర్వసమస్యలనూగురించి అనాకూర్చి తన గ్రంథాలలోదర్శించారు- లలిత కళలను గురించీ, భారతదేశప్రాచీనసాంస్కృతిక సంపదనుగురించీయేగాక, నవప్రపంచ నిర్మాణంలో భారతావని వహించదగిన పాత్రనుగురించికూడా ఆయన సరికొత్తపద్ధతులలో సరళశైలిలో కాల్పనికసాహిత్య జగత్తును సృష్టించారు

వీరిద్దరికి పూర్వం కన్నడకల్పనా సాహిత్యం ఇంకా బాల్యదశలోనే ఉంది- వీరికి మార్గదర్శకత్వం వహించగలరచయితలు ఉద్భవించనేలేదు. అయితే వీరు సాహిత్యరచనలో నూతన సంప్రదాయాలనుసృష్టించి, తరువాతి రచయితలకు మార్గదర్శకులయ్యారు.

ఈసందర్భంలో కువెంపు, రచితమైన కానూర్ సుబ్బమ్మసోకక్ రచించిన "ఇజ్జోడు," చెన్నల నరేశ్వరుడురచించిన "కళాప్రపూర్ణే" అన్న నవలనుగురించి ప్రస్తావించవలసిఉంది- ప్రకృతిలోనుంచి, జీవితంలోనుంచి యీనవలలు ఇతివృత్తాన్ని ఎంచుకున్నాయి- సతీ నూలేడ్డు, నరస్వతీసంహార, భాదీశరి అనేపేర్లతో బీచినసృష్టించిన సాహిత్యం హాస్యరస ప్రధానమైనది.

అనేక సాంఘికసమస్యలనుగురించి మహిళల అభిప్రాయాన్ని వ్యక్తపరిచేస్తూ రచనావ్యాసంగాన్ని కొనసాగించిన రచయితలలో త్రివేణి అనుపమ, ఆపాచేరి ప్రభృతు ముఖ్యులు.

కన్నడ కాల్పనిక సాహిత్యవనంలో ఇంతవరకూ పూచిన పుష్పాలు కన్నడప్రజలకు నిజంగా గర్వకారణమే- ఈ సాహిత్యపు ప్రమాణాలనుబట్టిచూస్తే ఇకపైన కన్నడసాహిత్యానికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉందన్న భావం స్ఫురించినట్లు మానదు.



కథానిక:

"ప్రతీకారం"

శ్రీక్యాతం సత్యనారాయణ స్వామి

"అక్కయ్యా! పోస్టు".

"ఎవరికి"

"నీకే".

అప్పుడే నాబ్రదర్ గణేశ్ తెచ్చిన కవరును తెరచిచూచాను. "పిచ్చాసుపత్రిలో మాజీ హంసలామ్ బోర్డు డైరెక్టర్ సూర్యంగారి మరణం" అని వ్రాసివుంది. పూర్వపు చరిత్ర ఒక్కసారి జ్ఞాపకమొచ్చింది కండ్లలో నీళ్ళు తిరిగినవి

"ఏమి అక్కయ్యా అలా ఏడుస్తున్నావు"

"నా స్నేహితురాలి భర్త చనిపోయాడు"

"బికె ఆమెవద్దకు పోదాంపదా! ఆమెను ఓదార్చుదాం"

"కాదు ఆమె దొక వింతగాథ"

"బికె నాకు చెప్పవూ! నే వింటానుగా!"

రాధ నాకాలేజి స్నేహితురాలు నన్ను చాలా ప్రేమించేది. పెండ్లయ్యాక ప్రతివారం ఒకజాబు వ్రాసేది. వాటిసారాంశ మేరాధ ఆత్మహత్యకు, సూర్యం పిచ్చికిగల మహాకారణమును తెల్పుచున్నది.

"అది మేము కాలేజీలో చదువుకొనే కాలం. నిండుయవ్వనం. అనురాగ పక్షిద్వయము అన్నట్లుగా నేను రాధా కాలేజీలో చాలా స్నేహముగా ఉండేవారము. ఇంట్లో మరి చెప్ప నక్కర లేదు మేము ఒకకంచములో తినుట ఒకముంచముపై పరుండుట సామాన్యమే కదా! ఇదిచూచి కాలేజి అమ్మాయిలు మమ్మలను "రెండు దేహాలు ఒక హృదయం అనేవారు" అలాకాలం జరుగుతూ పోయేది. అందానికితోడు పరిమళం అన్నట్లుగా అందాలరాణి రాధ మధుర సంగీతమునువిని "భళే" అననివారు మాకాలేజీలో లేకుండిరి రాధకు ఒక భావ ఉండేవాడు. అతను రాధను చాలా అనురాగంతో చూచేవాడు. అతని పేరు రమేష్ రమేష్ రాధలు ఎంత స్నేహంగా మెలగాలో అంతస్నేహంగా మెదలేవారు. వీరినిచూచి "నాకు కూడా ఒక భావ ఉంటే ఎంత సుఖపడేదాన్నో కదా అని అనుకునేదానిని ఒకనాడు రమేష్ తన హృదయరాణి రాధ చిత్రాన్ని కాగితంపై వేసుకవచ్చి రాధకు ప్రెజెంటు చేశాడు. దానికి జవాబుగా రాధ పాడినపాట నిజంగా 'మల్లీశ్వరీ' 'నాగరాజుల ప్రేమగీతాలలాగా నుండేవి వారిని చూసి ఆధునికయుగ తైలాసజ్జులని అప్పుడప్పుడు అనుకొనేదానిని. రాధా రమేష్‌ల వివాహాలకై తల్లిదండ్రులు ఇష్టపడ్డారు ఇటు రాధ రమేష్ ఆనందాలకు అంతులేదు ఇటువంటి సమయములోకూడా రాధ నన్ను మరచేదికాదు. రాధ రమేష్‌కు ఎంత దగ్గర పోవాలనుకుందో అంత దగ్గర ఇంకా పోలేదు. దాంపత్యమనే పవిత్ర సంబంధమే రాధ ఆ ఇష్టాన్ని పూర్తిచేసే ప్రపంచములో ఉన్న ఏకైక పవిత్ర సంబంధము. దానికి ప్రథమ సోపానమే వివాహము. రాధా రమేష్‌ల పరస్పర ఆశాసౌధాలను ఒక్కచిన్న సంఘటన దభేలున కూలదోసి గొప్ప శూన్యప్రదేశమును చేకూర్చింది రాధ తండ్రి రమేష్ సంబంధాన్ని త్రెంచివేశాడు. దానికి కారణం అనుకోకుండా వచ్చిన బీదత్వం. రమేష్ తండ్రి వినోదుడు ప్రఖ్యాత విదేశ వ్యాపారస్థుడు. క్రిందటి వారమే అమెరికానుండి వచ్చుచున్న ఆయన ఐదు స్టీమర్లు సామానుయుక్తముగా అరేబియా సముద్రములో మునిగిపోయినవి. ఆయన ధనాగారాలు ఆయన జీవితాధారాలే అట్టీమర్లు అవి మునిగిపోగా వినోదుని లక్ష్మీదేవి దీక్షి దరిద్రదేవత వద్దన కోరి వలచింది రమేష్ తల్లిదండ్రులు రాధ తలిదండ్రులకు ఎంత ఒప్పజెప్పినా రాధ తండ్రి 'నసేమిరా' ఒప్పుకోనన్నాడు

ఆ తర్వాత రమేష్ ఒకసారి రాధను ఒక సంగీత సభలో కలుసుకొన్నాడు- "రాధా! నీకైనా మీ నాన్నగారికిచెప్పి మన పెండ్లికురించి ఒప్పించవలయనన్నాడు రమేష్ "ఇపుడు నీవద్ద డబ్బులేదు- నీకాళాకరీలేదు- నీవు నన్నులా పెండ్లాడలవు- మన భావి జీవితములో నీవు నన్నులా సుఖంపగలవు నిన్ను నేను పెండ్లిసేసుకొనుట నా భావి అభ్యుదయ జీవితానికి ఒక గొడ్డలిపెట్టు పెట్టుట వంటిది- ఇక నీవు నా అశ వదలవలయును" అని తొందరగా కారులో కూర్చొని రాధవెళ్ళిపోయింది- రమేష్ ఆశాసౌధాలు ఒక్కసారి కూలినవి- అతని హృదయంలో చెలరేగిన తూఫానుకు అంతులేదు- హృదయములో పుట్టిన అగ్నిపర్వతముల లెక్కయేలేదు- వాటి జ్వాలాలిలమునుండి కెళ్ళిన లావాయే ఈ వేడి రక్తమా అన్నట్లు అతని శరీరము కడేదేతపించుచుండెను- ప్రేమ సమరములో కలిగిన పరాభవముచేత శరీరముక్రుంగిపోవుచుండెను. రాధకు ప్రతిక్రియాదేని గుణపాఠము నేర్పాలన్న తీవ్రవాంఛ అతనిలో జనించింది- రమేష్ జీవితంలో ఒకగొప్ప మార్పు జరిగింది- అతడు బుద్ధగయలో, ఒకరికి కాశీలో ఒకరికి కనపడినటుల పుణ్యతీర్థములకై పోయిన వారు అనేకులుచెప్పుకొనుచుండిరి-

అదువఱకు మేము ఇంటర్ ఫైనల్‌లో చేరుకున్నాము- అటు రాధకి సంబంధము మద్రాసులోని ఒకధనిక కుటుంబమువారి చేకుదిరింది- రాధకు కాబోయేభర్త ఒక ఆఫీసర్ శ్రీసూర్యం

ఆనాడు రాధకు పర్వదినం- "రాధాభవన్" లో జరుగు శుభపాణిగ్రహణ మహోత్సవమునకు హాజరైనఅతిథులు లెక్కలేదు- అటు మంత్రినుండిగైకొని ఇటు సామాన్య సోషియల్ వర్కర్ముట్టుకు హాజరయ్యారు- పెండ్లి జోరుగాజరిగింది- పెండ్లిఐనపిదప రాధ అత్తవారింటికి పోయింది- భర్త చాలాప్రేమించేవాడు- ఆరోజుల్లో రాధచూడని సినిమాలేదు- మద్రాస్‌లో టికిస్ చేయని హోటల్ లేదు- "దానప్రకాష్ హోటల్" మాత్రము చూడనిదా? రాధవాడే స్నోబాడర్లకు లెక్కలేదు- ఆమెపొందినఆనందానికి అంతులేదు- మద్రాసులో సాయంకాలము నిత్యము ఏదోఒక చోట కనపడే సినిమాతారలాగా ఉండేది- లీచ్, మోర్ మార్కెట్ జూ, ఆ ప్యారిస్ కార్నర్ మొదలగునవి ఆమె పుట్టింటినుండి తెచ్చిన స్థలములు- జైనాబజారులో ఏ కొత్తనగవచ్చినా రాధ అందరి కన్నముందర వాటిని కొనాల్సిందే- ఏకొత్త అలంకరణవస్తువువచ్చినా ముందర రాధ కరకమలములలో పడాల్సిందే- హైందూమోబోర్డుశాఖా డైరెక్టర్ భార్యవినరాధకు ఇంత హెూదా లేకపోయిన ఏమిలాభం- దీనినవాంఛించి రమేష్ వస్తానిందిన పెండ్లిని కాదన్నినన- ఇంతఏమి? అసలు ఆమె అలంకరణగదిచూస్తే మాత్రం నాకు జెమినిస్టూడియో "గ్రీన్‌రూమ్" లాగా కనబడినది- ఆ నిలువుటద్దము- ఆ సువాసనద్రవ్యములు అలమారలు, ఆచీరెలు, ఆ జాజెట్టు, అవిఇవి అననేమి చెప్పనలవికాని సకుస్త వస్తువులుండేవి- అసలుపెండ్లయి ఏడాదిగడిచి నప్పటికిఆ మెనుచూచిఆమె వేషభాషలను చూచి నవవధువే సిగ్గుతోతలవాంచుకొని ఓటమినిఒప్పుకొని తీరాల్సిందే- ఈలాంటి "ఆనంద్ మహాల్" లో ఆనందముగా జీవనముగడుపు తుండి మారాధ- భర్తకూడా ఆమెకు ఏ పనిలో అడ్డుపడేవాడుకాడు- తాను కూడా ఆనందములో భాగస్వాముడయ్యేవాడు- అటు రాధకూడా ఒకనాడు భర్త మనస్సుకు విరుద్ధముగానడది ఎరుగదు- ఇట్లుఅనురాగముతో దంపతులిద్దరు "ఆనందభవనము" లో, "వనములోని అనురాగ పక్షులజంట"లాగా దినముల గడపుచుండిరి

* * *

ఒకసంవత్సరముగడచిపోయింది రాధ భగవద్భక్తి మెండు- ప్రాణనాథుని గురువును ఆదరించే రీతి- తనఇష్టాన్ని ఒకటోరెండో దినాలుంచుకొని వారి సేవచేసేవాడు- రాధకుకూడా అలాంటి పరిస్థితులను తనకుఅలవాటు చేసుకోవాల్సి వచ్చింది- కొన్నిదినములలో సాధుసేవ చేయుటయందు భర్తకన్న భార్యయే మేటిఅనిపి చుకొన్నది-

ఒకనాడురాత్రి పదిఘంటలకు భర్త వెంబడి ఒక అతనితన వ్యక్తి వచ్చాడు- అతను కొంచెములావుగా పాదవుగానున్నాడు- అతని పెద్ద మీసాలు ఆ పెద్దగడ్డము, ఆకాషాయి వస్త్రధారణ చేతిలో కమండలము, మెడలో రుద్రాక్షమాల, చూపరుల కతనొక యోగివుంగవునిలా అనిపించేవాడు ఇంటిలో ఉద్యానవన మధ్యమముననున్న ఒంటిగది అతని నివాసమున కివ్వబడినది సర్వవిధముల సేవలుజరిగేవి- రాధయే అతనికి స్నానమునకై జలమునుంచుట, అన్నవస్త్రాదుల సర్వవిషయముల చూచెకిది- కాని విచిత్రమేమో కాని అతనువచ్చిన రెండవదినమునుండియే అతనికి జ్వరము దగ్గుమొదలైంది- అతను చాలా బాధపడుచుండేవాడు- సూర్యం రాధలు ఎన్నోసార్లు అతనిని బ్రతిమిలాడారు- డాక్టరువద్ద మందుపుచ్చుకోమని విచిత్రమేమో కాని మందుగైకొనడం వేరొకనంగతి కాని డాక్టర్నికూడా పిలువవద్దనే వాడు- సర్వసపర్యలకు రాధయే నుండేది- ఇట్లు ఒకవారమా గడచిపోయింది- జ్వరము ఇంకాతగ్గలేదు- రాధ సేవచేస్తూనేవుంది-

ఒకనాడు రాధ యోగివుంగవుని వద్ద కూర్చొనివుంది- అదిఎండకాలం మధ్యాహ్నం రెండుగంటలైంది- సూర్యం ఇంటివద్దలేడు ఆఫీసుకు పోయాడు- ఇంకా రాలేదు- ఇంటిలో రాధతప్ప మరెవరూ లేరు- ఎనిమిది దినములనుండి లేవశక్తి లేనిఆయోగి ఒక్కసారిలేచి నిలబడ్డాడు- అతని కండ్లు ఎర్రబడ్డాయి- కాషాయవస్త్రాలనుతీసి దూరముపారవేసాడు- జపమాల ఒకతట్టువిసరాడు- రాధను చెయ్యిపట్టిలాగాడు ఒక్కసారే రాధ భయపడింది- తన్నువిడిలించుకొనే ప్రయత్నముచేసింది- కాని లాభము లేకపోయింది- ఆ కృత్రిమయోగిలో పశుత్వము ప్రవేశించింది- రాధను తనకు అతిదగ్గరగా ఈడ్చుకున్నాడు-

"తనకోపితాన్ని అంధకార కూపంలోనెట్టినది రాధయేఅని, తన తల్లిదండ్రులు రాధతో తనవివాహ సంబంధము తెగినందుకు అవమానమును సహింపలేక ఆత్మహత్య చేసుకున్నారనియు- అసలుఅతను ఇంత వరకు ప్రపంచంలోనున్నది రాధతో ప్రతీకారం గైకొనందుకేనని అన్నాడు రమేష్ తనసుతానే పరిచయంచేస్తు రాధతో-"

రాధ నిశ్చేష్టపోయింది- రాధ ఇప్పుడు "పాతివ్రత్యమునందు ప్రపంచాగ్రస్థానమునందిన భారతదేశపు" భర్తృనారి- రాధకుఇప్పుడు భారతదేశంలో అంటె మాతృదేశంలో గౌరవంలేదు- అందుకే రాధ తన జన్మను అంతముచేయ నిశ్చయించుకొంది రాధ తన పూజనీయభర్తకు ఒక ఉత్తరంవ్రాసింది- అందులో తాను తనపుట్టింటికి పోతున్నానని వ్రాసి ఒకచిట్టి పెట్టిపోయింది

రెండవనాడు కారులో వస్తూ సూర్యం "చటపటా" లో కాలువవద్ద గుమిగూడిన గుంపునుచూచి ఆగాడు- వారిమధ్యలో భూమిపై పడిఉన్న శవాన్నిచూచి నిర్ఘాంతపోయాడు- తన హృదయరాణి రాధను ఆపరిస్థితిలోచూచి విలపించాడు- అతనికిపిచ్చెత్తింది- రెండవనాడే స్థానిక పేపర్లోపడిన "యోగి పుంగవుని ఆత్మహత్య" అన్న శీర్షిక ను చూచి చుట్టుపక్కవాండ్లు నిర్ఘాంతపోయారు- పోలీసు సూర్యంగారిని పట్టుకుంది- ఎంతప్రయత్నించినా రాధ యోగుల ఆత్మహత్యనంగతులు పోలీసువారికి తెలియనేలేదు- ఈశేనులో అపజయదేవతను పెండ్లాడామనిచింతించారనిపోలీసుదేవతలు

నాకు అదువరకు పోస్టులోచేరిన సంగతులనుబట్టి వారి ఆత్మహత్యల సంగతి నావరకు ఆశ్చర్యమును కలిగించలేదు- "ప్రతీకారేచ్ఛ ఎంత బాధకార్యాన్నైనాచేయించ గలదు గదా! ఇట్లు ఎందరిజీవితాలు నాశనమౌతూన్నాయోకదాఅక్కయ్యా" అన్నాడు కథ సాంతమునువిన్న నాబ్రదర్ గణేశ్-

ఇంపుయెంజా నిరోధకచర్యలు

న్యూఢిల్లీ, మే 19

భారతదేశంలో ఇంప్లుయెంజావ్యాధి వ్యాపించకుండా నిరోధించడానికి భారతప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటున్నది. సింగపూరులోను మలయాలోను యీవ్యాధి ఎక్కువగా వున్నదని వార్తలు వచ్చాయి.

సింగపూరునుంచి 1600 మంది ప్రయాణికులతో ఒక నౌక నేటిరాత్రి మద్రాసుకు రానున్నందున, వారిలో ఇంప్లుయెంజాతో బాధపడుతున్నవారు చాలమంది వున్నందున, అందులోని ప్రయాణికులందరినీ అయిదు రోజుల పాటు క్వారంటైన్ శిబిరాలకు పంపాలని, ఓడలోని రోగులకు వైద్య చికిత్సలు చేయాలని మద్రాసు రేవు అధికారులకు ఉత్తరువులు ఇవ్వబడ్డాయి.

జననమ్మర్దం ఎక్కువగా వున్న చోట్ల తిరుగవద్దనీ, అట్టి స్థలాలనుంచి ఇండ్లకు వచ్చిన తర్వాత ఒక చెంచా ఉప్పును గ్లాసునీళ్ళలోవేసి, అనిటితో పుక్కిలించి ఉమ్మివేస్తే మంచిదని ప్రకటించబడింది

కోట్లకొలది మానవులకు ప్రాణదాత

సర్ రొనాల్డురాస్ శత వార్షిక జయంతి

1857 మే 19 న జన్మించిన కీ॥శే॥ సర్ రొనాల్డురాస్‌గారు ఇండియా మెడికల్ సర్వీసులో పని చేస్తూ, మలేరియా రోగక్రిమి ఒకరకం దోమకడుపులో పెరుగుతూ కొనిపోబడుతున్నదని 1897 లో కనుగొని మానవజాతికి మహోపకారం చేశారు

అయితే మలేరియావ్యాధి ఏ విధంగా కొనిపోబడుతున్నదో ఆ రహస్యాన్ని భేదించటంవల్ల, మానవ చరిత్రలోకల్లా మహాభయంకరమైన ఈవ్యాధిపై జయప్రదంగా పోరాటం జరపటానికి ఆయనమనకు మార్గాన్ని చూపారు

సర్ రొనాల్డురాస్‌గారు ఇండియాలోఉండగా వ్రాసిన కొన్ని పద్యాలు, అనేకమందిప్రజలు వ్యాధిపీడితులవుతూ వైద్యులు నిస్సహాయస్థితిలో ఉండటంమీద ఆయనపడిన హృదయావేదనను, ప్రతిబింబించుకున్నాయి- "భారతీయజ్వరాలు" అనే ఒకదానిలో "కంటికి కనబడనంతటి చిన్నదిగాఉంటూ కోట్లకొలదిప్రాణులను బలిగొంటున్న రోగజీవి ఏదో" వెల్లడి జేయవలసిందిగా ఆయన భగవంతుడిని ప్రార్థించారు- మలేరియా జ్వరంవిషయంలో అప్పటివరకు తెలిసిననమూనాన్నంతటినీ- అదిచాలస్వల్పమే- అనేకసంవత్సరాలపాటు నిశితంగా పరిశోధనజరిపి, దోమలకు ఆజ్వరానికి సంబంధంఉన్నదనే ఒకసిద్ధాంతాన్ని పరీక్షించటానికి ఆయన నిర్ణయించుకొన్నారు- దోమలలో అనేకవందల రకాలున్నాయని ఆకాలంలో ఎవ్వరికీ తెలియదు.

రాస్‌గారు అనేక మలేరియా ప్రాంతాలకువెళ్ళి, వివిధరకాల దోమలను పట్టుకోవటంలో సహాయపడటానికిని, మలేరియా రోగపీడితులు ఆ దోమలచేత కుట్టించుకొనట్లుగా బందమివ్వటానికిని, తనస్వంత ధనాన్ని వెచ్చించారు- ఇట్లా రోగపీడితులరక్తాన్ని పీల్చుకొన్న ఈ దోమలలో ఏదో ఒకదానియందు మలేరియా రోగక్రిమికనిపించుటుందేమోనని ఆయన ఆశించారు- అప్పటివరకు ఒక్క మానవరక్తంలో మినహా మరెక్కడా అది కనిపించియుండలేదు

ఉద్యోగరీత్యా తన వైద్యవిధులను నిర్వర్తించుకొంటూ మిగిలిన కాలాన్ని ఈపరిశోధనకు వినియోగించుతూ రెండుసంవత్సరాలపాటు నిర్విరామంగా జరిపినకృషికి ఆయనకు వచ్చిన ఫలితమేమిటంటే, రెండుసార్లు మలేరియారోగంచే బాధపడటం- ఆయనకు ఒకసారి కలరా కూడవచ్చి, మృతిచెందినంత పని అయింది

రహస్య భేదనం

తనప్రయత్నమేమీ ఒకదారికి రాకుండా వృథాపోవటంతో నిరాశనిస్పృహలు ఆవరించి తనశ్రమనివిరమించుకోబోతున్న సమయంలో 1897 ఆగస్టు 20 న, తాను చేసిన కొరకై ఇంతకాలంనుండీ శ్రమించుతున్నదో ఆ రోగక్రిమి ఒకరకపు దోమలో ఆయనకు కనిపించింది- ఇది మచ్చలమచ్చల రెక్కలుగల దోమ- ఇది మలేరియాను మోసుకొని పోయేటటువంటిదని ఇప్పుడు మనందరకూ తెలిసేఉన్నది- ఈ దోమ 'టిష్యూ' లలో ఆయనకు ఒకనల్లనిచార కనిపించింది అది మలేరియా రోగజీవిగా ఆయనగుర్తించారు- ఆ మరునటిరోజుకు అదిపెరగటాన్ని ఆయనగమనించారు.

ఇతర పరిశోధనమార్గాలను సరిజూసుకోవటం, తన ఉద్యోగవిధులను నిర్వర్తించుకోవటం, ఈ పనులనుచేస్తూ, మలేరియారహస్యాన్ని కనుగొనటానికై ఆయనస్వేచ్ఛగా జరుపుకున్నకృషిలో సూక్ష్మదర్శినియంత్రంకింద పెయ్యికిపైగా దోమలను అణువుఅణువుగాకోసి వాటిల్లో మలేరియా రోగజీవులేమైనా కనిపిస్తాయేమోనని తీవ్రమైనపరిశోధన చేశారు- ఆయన ప్రతిఒక్కదోమకు కనీసం రెండుగంటలు కాలాన్నయినా వెచ్చించారు ఆ మరునటినంవత్సరం ఆ మన, కలకత్తాలో పక్షులందు మలేరియాను పరిశీలించి, వాహకందగ్గరనుంది వ్యాధికి గురి అయ్యే ప్రాణివరకు మలేరియా రోగజీవి జీవితక్రమణం వివిధంగా జరుగుతున్నదో ఆయన నిరూపించి చూపారు. ఈవివరాలను పూర్తిగా సేకరించిన అనంతరం 1899 లో ఆయన, ఇండియా మెడికల్ సర్వీసునుంచి ఉద్యోగవిరమణచేశారు

మలేరియా వ్యాధిచేత క్షామంచేత పీడింపబడుతున్న అనేక పెద్దపెద్ద ప్రదేశాలను, దోమలుపెరగటాన్ని కంట్రోలుచేయటంద్వారా తిరిగి ఆరోగ్యకరమైనస్థితికి తీసికొనిరావచ్చునని ఇతరులు గుర్తించేట్లు చెయ్యటంలోనే, రాస్‌గారు తనశేష జీవితకాలంలో చాలభాగాన్ని గడిపారు- ఆయనకృషిని ప్రశంసిస్తూ 1902 లో నోబెల్ బహుమానాన్ని ఇచ్చారు మలయాలో అప్పటివరకు మృత్యుప్రాంతాలుగా పరిగణింపబడుతూండే అనేకప్రదేశాలు, రాస్‌గారి శిష్యుడైన సర్ మాల్కొం వాట్సన్‌గారి పర్యవేక్షణకింద తిరిగి ఆరోగ్యప్రదేశాలలోకి మార్చబడినాయి సూయజ్ కాలువప్రాంతంలో మలేరియా ఉధృతంగాఉంటూండేది. అక్కడ దోమలకంట్రోలుకై ఆ కాలువ డైరెక్టర్లు ఆయనసలహా స్వీకరించారు.

అమెరికా డాక్టర్లుకూడా ఈ మార్గాన్ని అనుసరించి, పచ్చజ్వరానికి మరియొకరకం దోమ కారణభూతంగా నున్నదని కనుగొని, హవానా అంతటినుంచీ ఆ దోమలను తొలగించివేశారు- దీనితర్వాత వారి సైనికే సైద్యాధికారిఅయిన జనరల్ గొర్గాస్‌గారిని, పనామాకాలువ తవ్వకం జయప్రదమయ్యేట్లు చూడటానికై, ఆప్రాంత ఆరోగ్యస్థితికి సైద్యాధికారిగా నియమించారు- పనామాకాలువ తవ్వకానికై అంతకుముందు దీలెస్సెప్స్ అనే ఫ్రెంచి ఇంజనిరుచేసినప్రయత్నం, అక్కడి మలేరియా పచ్చజ్వరాలమూలంగా విఫలమై పోయింది

గొర్గాస్ 1914 లో రాస్‌కు ఇట్లా వ్రాశారు "మేము కాలువనునిర్మించటానికి, మలేరియావిషయంలో మీరు చేసినకృషిఫలమే దోహద మిచ్చిందనిచెబితే అందులో, అతిశయోక్తి ఏమీలేదను కొంటాను"

మలేరియామీద దీర్ఘకాలంగా జరుగుతున్న పోరాటచరిత్ర ఇప్పుడు ఉద్ధతస్థాయికి చేరుకొంటున్నది- మనకు ఇప్పుడు శత్రువుఎవరో తెలుసును- ప్రభుత్వాలుగనక చురుకైన పాత్రనుతీసికొని అంతర్జాతీయ సంస్థలతో సహకరించినట్లయితే, ఎంతటి విజయాన్ని సాధించవచ్చునో మనం తెలిసికొనియున్నాము

ప్రపంచ ఉద్యమం

ప్రపంచ ఆరోగ్యసంస్థ ఈనాడు, మలేరియా ప్రమాదప్రాంతాలలో ఆవ్యాధినుంచి కేవలం రక్షణను మాత్రమేగాక, మానవచరిత్రలో ఆ సలు ఈ భయంకరవ్యాధిని పూర్తిగా తుడిచిపెట్టి వేయటాన్నే లక్ష్యంచుతున్నది- ఈవ్యాధి అదృశ్యమై పోయేటంతవరకు దానినికొనిపోయేవాటిని నిర్మూలించుతుండటం ద్వారా అనేకప్రాంతాలలో ఈ లక్ష్యాన్ని సాధించటం ఇదివరకే జరిగింది.

డి-డి-టి. తదితర క్రిమినాశనిమందులకు దోమలు లొంగకుండా తయారవుతున్నాయన్న ప్రమాదానికి, మలేరియా వైద్యనిపుణుల వద్ద ఇప్పుడు శక్తివంతమైన జవాబు ఉన్నది- కంట్రోలు ప్రాంతంలో మలేరియాను ఒకసారి నిర్మూలించిన తర్వాత, క్రిమినాశనిమందుల వాడకాన్ని నిలిపివేస్తారు- దోమలు ఆ ప్రాంతానికి తిరిగివచ్చినప్పుడు అవి పట్టి చీకాకునుమాత్రమే కలిగించగలవుకాని, రోగప్రమాదాన్నేమీ కలిగించలేవు. ఒకవేళ మలేరియా గనక తిరిగి తలయెత్తేపక్షంలో, ఆవ్యాధిని కొనిపోయేవాటిమీద తిరిగి క్రిమినాశనిమందులను ఉపయోగిస్తారు

ప్రపంచంలో ఇప్పటికీ 25 కోట్లకు పైగా మలేరియా వ్యాధిపీడితులున్నారు- ఈవ్యాధికి బిల్లలు ఎక్కువగా బలిఅవుతున్నారు- అందులేత తగిన పర్యవేక్షణద్వారా త్వరలోనే ఈ వ్యాధి నిర్మూలనంకావటానికి ఉన్న అవకాశంయొక్క ప్రాముఖ్యమెంతటిదో తరేజాక్కువక్కాణించవలసిన అవసరంలేదు

1957 మే 13 న రొనాల్డురాస్‌గారి శతవార్షిక జయంతినాడు, ఈ భయంకర వ్యాధిని జయించటానికి దారిచూపిన ఆయన మహత్తర కృషికి కృతజ్ఞత తెల్పటం సముచితమవుతుంది.

ఆర్. ఎల్. మెగోజ్

★ వారఫలములు ★

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

19-5-57 ఆదివారముమొదలు 25-5-57 శనివారముదాకు

గ్రహగతి: మేషములో బుధ, కేతువులు. వృషభములో రవి, శుక్రులు. మిథునములో కుజుడు. సింహములో గురుడు. తులలో రాహువు. వృశ్చికములో శని. మకర, కుంభ, మీనములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పా.

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది, సంపత్ప్రదమైన కాలము లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది అదృష్టము కలసివస్తుంది. కాని, ముప్పిరిగొన్న భయము, దుఃఖము, నిర్బంధ పరిస్థితి సంప్రాప్తమవుతవి 19, 20 తేదీలు మంచివి అశ్విని- విచిత్ర వస్తులాభము 19 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన- ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి - 24 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. భరణి, ప్రాణమిత్ర వైమత్యము, 19 బంధుదర్శనము, ధన విషయమై ప్రయత్నము- 20 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష 24 బంధుదర్శనము, నాట్యదర్శనము. కృత్తిక- రాజకీయ వ్యవహారాటంకము, 20 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, కామచింత 25 ఇష్టమిత్రగోష్ఠి, వినోదక్రీడాసక్తి

వృషభం:

కృత్తిక 2,3, 4 పాదములు

రోహిణి, మృగశిర 1,2 పా.

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది- కాని అనారోగ్య లక్షణములుకూడా ఉంటూఉంటవి- స్థాన చలనము, క్లేశము, ఇనుకుడించిన వ్యయము, దండుగలు సంభవించగలవు 21, 22, 23 తేదీలు మంచివి. రోహిణి- రాజకీయ వ్యవహారజయము 20 బంధుదర్శనము, పుణ్యకార్యాచరణ- 21 ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యానుకూలత- 25 బంధుదర్శనము, మానసోల్లాసము మృగశిర- యత్నీకృతకార్యదీక్ష- 21 బంధుదర్శనము, మందబుద్ధి.

మిథునం.

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది సంతోషప్రదమైన కాలము- సుఖము ద్విగుణీకృతముగా ఉంటుంది, ఐశ్వర్యయోగము కొనసాగుతుంది- కాని ఎడతెగని వ్యయము, ఖేదము, ఆపద, హాని సంభవించగలవు- 24, 25 తేదీలు మంచివి ఆర్ద్ర- యత్నీకృత కార్యసాధనము 22 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైక్లవ్యము పునర్వసు- సంగీత సాహిత్య నరసనల్లాపములయందు ఆసక్తి 22 బంధుదర్శనము తుందల మనస్సు

కర్కాటకము:

పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది, లాభప్రదమైన కాలము- ఆరోగ్యము మేలుగా ఉంటుంది సంతోషము ఎడతెగకుండా ఉంటుంది- శత్రువులు నశించిపోతారు. కాని కలహము, పీడ, సంతాపము ఉండగలవు, 19, 20 తేదీలు మంచివి. పుష్యమి- పరిస్థితులు మారుట 23 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీవివాద ఆశ్రమ- ఆకస్మిక ధనవ్యయము 19 ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్యప్రయత్నము- 23 బంధుదర్శనము, దూరవార్తాశ్రవణము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము, కార్యజయము ఇనుమిక్కిలిగా ఉంటుంది- కాని విఘ్నములు ఉంటూఉంటవి- త్రిప్పట, అనారోగ్యము, కలహము, అవమానము సంభవించగలవు. 24, 25 తప్ప అన్ని తేదీలూ మంచివే మఘ- కించిద్ధన లాభము 19 బంధుదర్శనము, ధనవిషయమై ప్రయత్నము- ఇష్టమిత్రగోష్ఠి, కార్యసైకల్యము- 24 ఇష్టమిత్రగోష్ఠి, మృదుమధుర పదార్థ భక్షణము పుబ్బ- యత్నీకృత కార్యఆలస్యము 19 బంధుదర్శనము, నిర్హేతుక శత్రుత్వము- 20 ఇష్టమిత్రగోష్ఠి, కార్యాటంకము. 24 బంధుదర్శనము, జ్యోతిషవిద్యాప్రసంగము ఉత్తర- క్రయవిక్రయమూలక ధనలాభము 20 బంధుదర్శనము, ధనలాభము- ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాచరణము- 25 ఇష్టమిత్రగోష్ఠి, కేళీవిలాసము.

కన్య:

ఉత్తర 2, 3,4 పా.

హస్త, చిత్త, 1, 2 పా

ఈవారము నష్టముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము- సంపద్యోగము కొనసాగుతుంది- స్త్రీలాభము సమకూరుతుంది- కాని ధన నాశము, హాని, కలహము, దరిద్రదశ, దుఃఖము సంప్రాప్తమవుతవి- 19, 20 లు తప్ప అన్ని తేదీలూ మంచివే. హస్త- మిత్రజన వశ కార్యానుకూల్యము 20 బంధుదర్శనము, రాజజనసల్లాపము- 21 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము- 25 బంధుదర్శనము, ధనలాభము చిత్త- నూతన కార్యారంభము 21 బంధుదర్శనము, కృషివిషయమై ఆలోచన.

తుల:

చిత్త 3,4 పా, స్వాతి,

విశాఖ 1, 2, 3 పా.

ఈవారము అనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమైనకాలము, కాని వ్యయము విడువకుండా ఉంటుంది- వ్యసనము, అనారోగ్యము, ముప్పిరిగొన్న భయము, హాని సంభవించగలవు. 19, 20, 24, 25 తేదీలు మంచివి. స్వాతి- మిత్రజన సహాయము 22 ఇష్టమిత్రగోష్ఠి, అధిక వ్యయము. విశాఖ- స్వాధికారాభివృద్ధి- 22 బంధుదర్శనము, వ్యర్థముగా తిరుగుట

వృశ్చికం:

విశాఖ 4 వ పా, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది- అనారోగ్యము, క్లేశము, ఆపద, భీతి ధననాశము, హాని సంప్రాప్తమవుతవి- ఇట్లున్నా ఆభరణప్రాప్తి యుండగలదు- సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. 19, 20 తేదీలు మంచివి- అనూరాధ-ప్రయత్నముతో కార్యసాధనము 23 ఇష్టమిత్రగోష్ఠి, శరీరపీడ జ్యేష్ఠ-అకారణ శత్రుత్వము 19 ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలను వినుట 23 బంధుదర్శనము సత్కథాశ్రవణము-

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ,

ఉత్తరాషాఢ 1పా

ఈవారము వ్యయముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది- శత్రువులు నశించిపోతారు. లాభము అవిచ్ఛిన్నముగాఉంటుంది. సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది- కాని కలహము, ద్విగుణీకృత క్లేశము దరిద్రదశ, శోకము సంప్రాప్తమవుతవి 22 23 తేదీలు మంచివి- మూల- ఈప్సితకార్యవిఘ్నము 19 బంధుదర్శనము ధన నిక్కచ్చి ఇష్టమిత్రగోష్ఠి ధన వ్యయము 24 ఇష్టమిత్రగోష్ఠి. నీటికి సంబంధించిన వస్తులాభము పూర్వాషాఢ- వ్యవసాయములయందు ఆసక్తి- 19 బంధుదర్శనము, కాలాతిక్రమణ భోజనము, 24 బంధుదర్శనము, పరకజన

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

సోమవారం, మే 20

ఉ॥ 6 50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 తె- భక్తిగీతాలు, 7-45 క-వా, 8-00 అం వా, 8-15 హిం-వా, 8-30 ఎస్ వి-పాటలు, 9 00 వర్తమానములు-

మ॥ 12-30 సుగమ సంగీత్ (ఎ-భ), 12 50 మ-వా, 1-00 సితార్ (భ), 1 10 గానసుధ (భ), 1 50 తె-వా, 2 00 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 భజన్, 5 45 కర్నాటక సంగీత పాఠం, 6-00 స్థానిక వార్తలు. 6 05 శాంతియాత్రలు 6 15 భజన్, 6-30 గ్రామ సీమ, 7-00 తె-వా, 7-15 గ్రామ సీమ, 7-30 రెండవ ప్రపంచంలో వైద్యరంగ శోధన: ఆహార పదార్థములు ప్రసంగము; 7-45 మైసూర్ వి-వాద్యము: పయోలిన్, 9 00 అం-వా, 9-15 ఉ-వా, 9 30 బి-ఎస్-అనార్కలీ:గీత్, 9-45 బాపూ రావు జోషీ, 10 30 వర్తమాన సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6 35 ప్రసార విశేషాలు 6 40 భక్తిరంజని (భ), 7-00 తె- వా, 7 15 తె పద్మలక్ష్మి (హైదరాబాదునుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా; 8-15 ప్రసార సమాప్తి

మ॥ 1 00 గానసుధ (భ), 1-30 సితమంజరి [భ], 1-40 హిం-వా; 1 50 తె-వా, 2 00 వీణ: నిలయ విద్వాంసులు 2-30 ప్రసార సమాప్తి-

సా॥ 5 30 వి. శ్రీనివాసన్ 6 00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6 05 శాంతియాత్రలు, 6 15 గ్రామస్థుల కార్యక్రమము; 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7 30 రెండవ ప్రపంచంలో వైద్య పరిశోధన, ఆహార పదార్థములు ప్రసంగము 7 45 సుగమ సంగీత్ (ఎ-భ) 8 00 లయభాను 8 30 వి. శ్రీనివాసన్ 9-00 అ వా, 9 15 శాస్త్రీయం (ప్రసంగం) 9 30 వాద్య సంగీతం (భ), 9 45 జానకీ పరభమ హరికథా కాలక్షేపము పుల్లేశపర్తి కాశేశ్వరీదేవి 10 30 ప్రసారసమాప్తి.

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.

బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ — మహాత్మాగాంధీ రోడ్ సికింద్రాబాద్.

మా 3 సంవత్సరాల క్యాష్ సర్టిఫికెట్లకొని మీ డబ్బును పొందుపరచుకొనుడు.

నూటికి 3½ % కాంపౌండు వడ్డీ ఇవ్వబడును.

ప్రతి రు. 89.50 లు. పెట్టుబడి 3 సంవత్సరాల తర్వాత వడ్డీలో సహా రూ. 100 లు అగును.

10 రోజుల నోటీసులో సర్టిఫికెట్ల పైకమును గడువులోపల బాకీను తీసుకొనవచ్చును.

బి. వివేకానందం — మేనేజర్, హైదరాబాద్

ఎన్. ఎమ్. చోక్షి — జనరల్ మేనేజర్

A.A.

వివాహములకు

కొత్తస్టాకు ప్రత్యేకముగా తెప్పించబడినది.

సిల్క్, జార్జెట్, క్రేప్, బనారస్, కాంజీవరం, కంచి, గుంటూరు, గద్వాల మరియు అనేక గ్రామముల చీరలు-

దయచేసి ఎల్లప్పుడు రాగోరుచున్నాము.

నీలకంఠం నర్సిములు

బట్టల దుకాణం

సుల్తాన్‌బజార్, (ఫోన్: 4907) హైదరాబాద్ - (ఆం-ప్ర)

(A. A)

A. B. O. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మంచి పాత్రలు.

మిక్కిలి సరసమైన ధరలు: హోల్‌సేల్ ధరలకు కాంటసీ బ్రాయండి.

ఏ సియన్ బైసికిల్ కాంపానెంట్స్

స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రలు తయారుచేయువారు

161, యరవాడ- పూనా-



స్టాకిస్టులు:

మెసర్స్: పటేల్ అండ్ కం॥ 149, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్:

,, యల్. చిమన్‌లాల్, మహారాజ్‌గంజ్, హైదరాబాద్:



వాడవేళ్ళవ్యాపారము

సుబ్బాబుల్వయ్యగారి

వెంకటేశం కమీషన్ ఏజంటు

లైసెన్సు నం. 4941

(కర్నూలు జిల్లా)

హైదరాబాద్, 18-5-1957

120 పేర్ల పల్లా పిక్కింపికి		
కొత్తపల్లి నియ్యం	52-0-0	57-0-0
పెంబర్లు కొ॥	58 0-0	60 8-0
పాంబర్లు కొ॥	66-0-0	70 0-0
పాంబర్లు పా॥		
నూకలు	38 0-0	42-0-0
పరంగల్ పాంపా॥		
పరంగల్ పాం కొ॥	67-0-0	71-0 0
కందులు పెద్దవి		48 4-0
కందులు చిన్నవి	44-15-0	45 0-0
మినుములు	65 0 0	66 8 0
పెసలు		45 5-0
శెట్లం	33-0-0	40-0-0
శెట్లకొన్నలు	43 0-0	51 0-0
పత్తికొన్నలు	42 0-0	43-8 0
మిరపకాయలు	110-0-0	150-0-0
పసుపు	46-0-0	48-0-0
పెనట్టు	50-0-0	51-0-0
చిల్లిగడ్డ కొ॥	10-0-0	12-0-0
ఉంతపండు కొ॥	28 0-0	38-0-0
శెట్లపువ్వులు	100-0-0	115-0-0
ఇలాతిలలు పా॥ (సం॥1 3)		
బోధనకర్కరి (సం॥1 3)	101-0-0	
పెద్దకందిపప్పు	62-0-0	63-0 0
చిన్నకందిపప్పు	56 8-0	59-8-0
శనగపప్పు	55-0-0	56-0-0
పెసర పప్పు	64-0 0	68-0-0
మినుప పప్పు	80 0 0	93-0-0
అంకపిండి	49-0-0	51-0-0
తులసలు		24-18-0
అముదాలు		778 13 0
12 పేర్ల పటాసు.		
ఆల్లం		3-0-0
యాలగడ్డ	5-0-0	8-0-0
అలుగడ్డ		8 12 0
40 పేర్ల పటాసు.		
నెయ్యి	120 0-0	135-0-0

ఈ ప్రకారం యిరోజు అయిన ధరలు వ్రాయించినాము- కిట్టిన పరుకుల పంపవచ్చును; తెప్పించుకోవచ్చును-

భారత జాతీయ మహిళా సమాఖ్య ద్వితీయ మహాసభ

విజయవాడ, మే 18

అఖిలభారత మహిళా మహాసభ ఆహ్వానసంఘ కార్యాలయం 25 6-331 నెంబరు మేడ లో తెరువబడిందని ఆహ్వానసంఘం వారు తెల్పుతున్నారు ఆహ్వానసంఘం టెలిగ్రాఫ్ అడ్రసు "మహిళ" అనే పేరుతో రిజిస్టరు చేయబడింది ఇకనుండి తుత్కప్రత్యుత్తరాలు ఈ క్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.

టెలిగ్రామ్స్ 'మహిళ', ఆహ్వాన సంఘ కార్యాలయము, భారతజాతీయ మహిళాసమాఖ్య ద్వితీయమహాసభ 25-6-331 మ్యూజియం రోడ్డు. గవర్నర్ పేట. విజయవాడ 2.

శ్రీ జె. వి. ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, మే 18

రాష్ట్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు కేంద్ర ప్రభుత్వ నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి, ఉపమంత్రి లో ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల, విద్యుచ్ఛక్తి సమస్యల్ని చర్చించడానికై మే 30 వ తేదీన ఢిల్లీకి బయలు దేరుతున్నారు. జూన్ 1 నుండి 3 వరకూ అయిన ఢిల్లీలోని "హైదరాబాద్ ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. జూన్ 1,2 తేదీలలో అంగీ ఎ- ఐ- సి- సి- సమావేశంలో కూడ పాల్గొని జూన్ 6 వ అయన తిరిగి హైదరాబాదు చేరుకొంటారు.

వేజ్ బోర్డు సిఫార్సులు

వెంటనే ప్రకటించాలని మహాదేవ్ సింగ్

హైదరాబాద్, మే 17

మాజీ శాసనసభా కార్యదర్శి శ్రీ ఎం. హనుమంతరావు అధ్యక్షతలో నియమించబడిన ఇరు పక్ష సభ్యులుగల వేతనాల బోర్డు సిఫార్సుల్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని లోకియా సోషలిస్టు పార్టీకి చెందిన శాసనసభ్యులు ఎం. మహాదేవ్ సింగ్ డిమాండ్ చేశారు. విలేకరులతో మాట్లాడుతూ వారు వేతనాల బోర్డు సిఫార్సులపై ఎదురు చూస్తూ యిటీవలగా ప్రయివేటు యజమానులు కూడ తమ కార్మికుల వేతనాల పరిస్థితిని పెంచుతూ వస్తున్నారు.

వేతనాల బోర్డు సిఫార్సుల్ని ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారిని అమలు జరుపాలని మహాదేవ్ సింగ్ అన్నారు. ప్రభుత్వం బి. ఎస్- టి- యు- సి- అనుబంధ సంస్థల పేరు గుర్తింపునిస్తూ మిగిలిన కార్మిక సంఘాల్ని నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయనన్నారు.

హిందీ మజ్దూర్ సభ

హిందీ మజ్దూర్ సభకు వి కూటమిలోను సంబంధం ఉండరాదని, అది తటస్థ ప్రమాణ సంస్థగా ఉంటుందని మహాదేవ్ సింగ్ అన్నారు-

విద్యుచ్ఛక్తి శాఖ ఖర్చు

గత సంవత్సరం విద్యుచ్ఛక్తి శాఖ కార్మికులకు 25 రోజులపాటు సమ్మె చేసినప్పుడు అ శా ఖ రు. 2,36,440 అదనపు ఖర్చు చేసిందని మహాదేవ్ సింగ్ అంటున్నారు-

ఈ మొత్తం సమ్మె కాలంలో పరిస్థితిని అదుపులో పెడానికి ఖర్చు చేయబడింది ఇందు ప్రభుత్వ కార్మికుల అభ్యర్థుల్ని అమోదించినా అంత ఖర్చయ్యేది కాదని అయనన్నారు-

ఎన్నికలలో జీపుల వాడకం

గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు వాదులు షుగర్ నగర్ దక్కార్ ఫ్యాక్టరీకి చెందిన జీపులు, డబ్బు వాడుకున్నారని యింత కాలం అయిన తరువాత మహాదేవ్ సింగ్ నేడు కాంగ్రెసును విమర్శించారు. ఆ ఫ్యాక్టరీని జాతీయం చేస్తే అలా జరగేది కాదన్నారు-

రాష్ట్రంలో కమ్యూనిటీ రేడియో సెట్లు

1957-58 లో 1400

నెలకొల్పు నిర్ణయం

హైదరాబాద్, మే 17

ఆంధ్రలో 1000 తెలంగాణాలో 400 కమ్యూనిటీ రేడియో సెట్లను 1957 58 లో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటు చేయాలని సంకల్పించబడినట్లు తెలుస్తున్నది ఆంధ్రలో 1750, తెలంగాణలో 75 రిసీవర్లు యిప్పటికే ఉన్నవి.

మొత్తం ఆంధ్ర దేశ్ లో ద్వితీయ త్రిణాళిక కాలంలో 6,200 సెట్లు నెలకొల్పబడుతాయి.

వరంగల్ కార్మికుల సమ్మె విరమణ

వరంగల్, మే 16

మే 13వ తన విరమించి సమ్మె ప్రారంభించిన సుమారు 300 మంది లోలు పరిశ్రమ కార్మికులు కార్మిక నాయకులు, యజమానులమధ్య కార్యాలయాలు ప్రారంభమైన తరువాత మే 14వ తేదీనాడు తిరిగివచ్చి పనిలో ప్రవేశించారు. ఆ రోజునవారు శ్రీ జి- రాజాకిషన్ నాయకత్వంలో ఊరేగింపుతీసి పోలీసిక్యాంపు రద్దు ఫలితంగా అనే జీతాలను కల్దారులో యివ్వాలని నినాదాలు చేశారు.

సహకార శిక్షణ తరగతులు

ఖమ్మం, మే 18

హైదరాబాద్ కేంద్ర సహకార సంఘం మే 20 వ తేదీనుండి ఖమ్మం జిల్లా బోనకల్లులో సహకారోద్యమ అనధికార సభ్యులకు ఒక వారం రోజుల శిక్షణ తరగతుల్ని ఏర్పాటు చేస్తున్నది. శ్రీ పొన్నుకంటి సత్యనారాయణరావు, ఎం. ఎల్. ఏ. ఈ తరగతులకు ప్రారంభోత్సవం చేస్తారు.

గోవా ఖైదీలు

శ్రీమతి లక్ష్మీమీనన్ వివరణ

న్యూఢిల్లీ, మే 18

విదేశాంగశాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ యిప్పటికి గోవా జైళ్ళలోనున్న విడుదల భారతజాతీయులను గుర్తించే విషయమై పోర్చుగీసు ప్రభుత్వానికి సంతృప్తి కలగనందున వారు విడుదల చేయబడలేదని తెలియజేసింది- వారి జాతీయతను తెలిపే సర్టిఫికెట్లు అందచేయబడిన వెంటనే వారు విడుదల చేయబడుతారు.

న్యూఢిల్లీలోని పోర్చుగీసు రాయబారి గోవాకు వెళ్ళిన తరువాత అక్కడి జైళ్ళలోని పరిస్థితులు బాగుపడినందున ఆమె అన్నారు ఇప్పటికి 354 మంది భారతీయ ఖైదీలు గోవానుండి విడుదల చేయబడినారు. అయితే గోవాలోని రాజకీయ ఖైదీల సంఖ్యా వివరాలు తెలియవు.

చెరకు సలహా సంఘం

హైదరాబాద్, మే 18

రాష్ట్రప్రభుత్వం యీ క్రింది వారిని చెరకు సలహా సంఘ సభ్యులుగా నియమించినది- వీరి పదవీకాలం ఒక సంవత్సరం మాత్రమే.

చెరకు ఉత్పత్తిదార్ల ప్రతినిధులు: శ్రీ పి- రామస్వామినాయుడు, యం-ఎ- అనర్స్, యల్-యల్-ఎ- బొమ్మిలి, శ్రీ కాపరేంబిల్లా, శ్రీ మైనా కృష్ణారావు బకింగ్‌హాంపేట విజయవాడ. చెరకుదార్ల ఉత్పత్తిదార్ల పరిధినులు: మెసర్స్ ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్ కణుపర్తి జి- గో- జిల్లా, మెసర్స్ దక్కన్ షుగర్ అండ్ ఆల్కాలీ కంపెనీ లిమిటెడ్, సామర్లకోట తూ గో- జిల్లా. బెల్లం ఉత్పత్తిదార్ల, బెల్లం వ్యాపారస్తుల ప్రతినిధులు: శ్రీ కె. శ్రీరాములు రెడ్డి చిత్తూరు జిల్లా పండచార పరిషత్ కార్ల ప్రతినిధులు: శ్రీ కల్లూరి సుబ్బారావు యం-యల్-ఎ- అనంతపురం, ఇతర అనధికార సభ్యులు: శ్రీ కోట రామస్వామి బి-ఎ- కిర్లంపూడి, తూ గో- జిల్లా.

భట్నాగర్ అమరణాంతర నిరాహార దీక్ష

హైదరాబాదు, మే 18

తొలగింపబడిన ప్రొఫెసరు సోషాధ్యాయుల సంఘ అధ్యక్షులు గిరిధర్ ప్రసాద్ భట్నాగర్ తాము ఇంతకు క్రితం నిర్ణయించుకొన్న 31 రోజుల నిరశనదీక్షను పూర్తి చేసుకొని ఇప్పుడు అమరణాంతర నిరాహారదీక్షను చేపట్టారు- వీరి నిరాహారదీక్షకు సానుభూతి పూర్వకంగా అజ్మల్ కసాబ్ అనే ఉపాధ్యాయుడు కడ్డక ఉపాధ్యాయులు రహీముద్దీన్, యాదగిరి అనేవారు నిన్నటినుండి నిరశనదీక్షను ప్రారంభించారు.

ప్రభుత్వం తొలగింపబడిన ప్రొఫెసర్ ఉపాధ్యాయుల దిగువండ్ల పూర్తికి తగిన సంతృప్తికరమైన వైఖరిని అవలంబించుటలేదని అందువల్ల తమదీక్షను ఈ ఉపాధ్యాయులు పూర్తి అయ్యేవరకు కొనసాగించగలమని తెలిపారు.

ప్రమాదాలు, మరణాలు

హైదరాబాద్, మే 18

రిసాలా అడ్డాలానుండి ఇసుకతీసుకొనివస్తున్న లారీ ఒకటి ప్రమాదానికి గురిఅవడమనవల్ల నలుగురు గాయపడినారు. ట్రాఫిక్ పోలీసు తగినంత దర్యాప్తు చేస్తున్నది.

... ...

ఉప్పల్ గ్రామానికి చెందిన అక్కన్న అనే ఆమె కాలినుండి నీళ్ళు తోడుకుంటూ కాలుజారి బావిలో పడి మరణించింది. పోలీసుల పంచనామాతరువాత శవాన్ని ఆమెబంధువులకు అప్పగించారు.

... ...

మల్కాజిగిరిలో 14 సంవత్సరాల పిల్లవాడు బావిలోపడి మరణించాడు ఇంటిలో కొట్లాడి బావాలని బావిలోదూకి ఈ పిల్లవాడు ఆత్మహత్యకు పాల్పడినట్లు బావిలోబడుతున్నది. పోలీసులు దర్యాప్తుజరిపి శవాన్ని తల్లిదండ్రులకు ఇచ్చివేశారు.

... ...

బంగయ్య అనే 13 సంవత్సరాల బాలుడు పాయి లో ఆడి, తుదకు మృత్యువాత పడినాడని విదులాబాదు నుండి అందినవార్త తెలుపుతున్నది.

సమైక్య ఎ.పి.సి.సి. నియమావళి

సంయుక్త సమావేశం ఆమోదించిన తర్వాత

ఎ.ఐ.సి.సి. చే ధృవీకరణ

హైదరాబాదు, మే 18

ఎ-ఐ-సి-సి- మరియు హెచ్-పి-సి-సి- అధ్యక్షులు సమైక్య ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ముసాయిదా నియమావళిని సిద్ధంచేయుటకై నిర్వరచిన ఐదుగురు సభ్యుల ఉపసంఘం తన పనిని త్వరలోనే ముగించగలదని ఈ చిత్తు నియమావళి జూన్ ఆఖరువారంలో హైదరాబాదులో సమావేశమవగల రెండు పి-సి-సి-ల సంయుక్త సమావేశంలో పరిశీలించబడగలదని తెలుస్తున్నది- నియమావళి రచనకై నిర్వరచబడిన కమిటీలో ఈ క్రింద జాబితా కలదు-

ఎ- సరోత్తమరెడ్డి (వైస్ మెరుగుపరచువారు) కళా వెంకటరావు, కె వి- సుబ్బారావు, కె బుచ్చిసుందరెడ్డి, వి-బి రాజు, ఇదే సమావేశంలో సమైక్య ఎ-పి సి సి కార్యవర్గంకూడా ఎన్నుకోబడగలదు. ఇక ఆమోదించిన నియమావళిని పి-సి-సి ధృవీకరణకై పంపబడగలదు. గడచిన 70 సంవత్సరాలనుండి పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మే 23వ అనంతపురంలో తుదిమారుగా సమావేశమవుతున్నది.

24-5-57 తేదీన గొప్ప విడుదల

ఆలిండియా పిక్చర్స్ సమర్పించు:

"సీలోఫర్"

కా॥ సుశీల, చిత్రా, సిహి, శ్యామ్‌కుమార్, సుందర్.

నిర్మాతకులు. పి. యస్. అరోరా.

సంగీతము. వసంత్ ప్రకాశ్.

స్టేట్ జియా మనోహర్

హైదరాబాదు. హైదరాబాదు. సికింద్రాబాద్.

(Cima) రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

8 వ మహత్తర వారం

పారథి చిత్రం

"పెద్దరికాలు"

కా॥ అంజలి- జగ్గయ్య- రేలంగి- గిరిజ- పెరుమాళ్ళు-

ప్యారమౌంట్ రీగల్

సికింద్రాబాదు. హైదరాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-0 మరియు 9-30 గం॥

[Cima] నవయుగ రిలీజ్.

6 వ మహత్తర వారం



గురుదత్ వారి 'ప్యాస'

తారలు. గురుదత్, మాలాసిన్హా, మధుమతి, రహమాన్, వహీదారహమాన్, జానివాకర్.

దర్శకత్వం. గురుదత్. సంగీతము: యస్. డి. బర్మన్

జెమ్‌ఖుడ్ అజంతా

హైదరాబాదు. సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-30, 6 30 మరియు 9-30 గం॥

(Trupix) యూనిక్ పిక్చర్స్ విడుదల.

6 వ మహత్తర వారం

సిప్పి ఫిలిమ్స్ వారి

"మిస్టర్- X"

తారలు అశోక్ కుమార్, నళినీజయవంత్, ప్రాణ్, జానివాకర్, హెలెన్.

సంగీతం; యస్. దత్తా. దర్శకత్వం. నసూభాయ్‌భట్.

పాలెస్ మనోహర్

హైదరాబాదు. సికింద్రాబాదు.

Trupix నేడు 3 ఆటలు: 3 30 6-30, 9-30 గం॥ (నవయుగ రిలీజ్)

నేటి రాత్రి — నేటి రాత్రి

శారద ప్రొడక్షన్సు వారి

"మాయపగ్రి"

తా॥ షకీల్, మహిపాల్, కృష్ణకుమారి, అమర్‌నాథ్, మురాద్.

సంగీతం: బి-ఎస్- జాని; దర్శకత్వం: బి-ఎమ్- ఖాన్

రాయల్ హైదరాబాద్. యాకుత్ మహల్ హైదరాబాదు.

తాజ్ మహల్ మల్లేపల్లి. చిత్ర సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3 30, 6 30, 9-30 గం॥

(Trupix) జగత్ పిక్చర్స్ రిలీజ్.

16 వ వారం
విజయా వారి
"మాయా బజార్"

తారాగణం:- ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, సి. ఎస్. ఆర్, సావిత్రి మరియు సూర్యకాంతం.

సాగర్ హైద్రాబాద్. | ప్యారడైజ్ సికింద్రాబాద్. (ఎయిర్ కండిషన్డు)

నేడు 3 ఆటలు. 2-30, 6-0, 9-30 గం॥

ప్రేమ్ టాకీస్ - నల్గొండ, శ్రీరామ్-కొత్తగూడెం, మెజిస్టిక్-మహబూబ్‌నగర్, రోజ్ - కరీంనగర్, సుందర్-ఖమ్మంమెట్టా, వెంకటేశ్వర్-ముత్తుగూడెం.

వి/ఇ యా రిలీజ్.

పండి బంగారుధరలు
సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్
టెలిఫోన్ నం. 4890.

హైద్రాబాదు, మే 16	
బంగారం	110-8-0
ఆభరణాలు	111-0-0
నగరసు	71-8-0
ఇండి 100 రు-	191-8-0
చిల్లర రు- 1 కి-	1-15-0

నేటిరాత్రి
తగ్గింపు రేట్లపై
రాజ్ కమల్ కళామందిర్
వారి
ఝనక్-ఝనక్
పాయల్ బాజె
తా॥ సంధ్య- గోపికిషన్
నూర్ మహల్
టాకీసు
ఫోన్. 5667.
గోల్ నాకా, అంబర్ పేట
కాచిగూడ రైల్వేస్టేషను
(Bahar) దగ్గర

సంగీతములో కూడిన ఒక చురుకైన బాలిక యొక్క
అద్భుత గాథ.
మద్రాసు టాకీస్ వారి
"పాయల్"

తా॥ నుళిదేవత, జేమినాథ్, రాగిణి, మోహన్, ఆగా, అనిల్‌బిశ్వాస్
సంగీతము: హేమంత్ కుమార్,
దర్శకత్వం: జోసఫ్ తలియాత్.
త్వరలో వచ్చుచున్నది.
లిబర్టి హైద్రాబాద్. | రాయల్ హైద్రాబాద్.
(Trupix) హన్సా పిక్చర్స్ రిలీజ్.

మనిలాలో ఇన్ఫ్లుయంజా వ్యాధి
మనిలా, మే 18
మనిలాలో ఇప్పటివరకు 30 వేల మందికి ఇన్ఫ్లుయంజా వ్యాధి సోకినది. ఈ వ్యాధిని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు అదుపులో పెట్టలేకపోతున్నారు.

పోస్టాఫీసుపై దాడి
కాడోస, మే 18
భేలాలోని పోస్టాఫీసుపై దాడి జరిగి రు. 200 అపహరించబడినదని ఈ దాడిలో ముగ్గురు పోలీసులు గాయపడ్డారని తెలుస్తున్నది.

నేటిరాత్రి నేటిరాత్రి
మంచి చిత్రము కొరకు ఎదురు చూచుచున్నాము
అది ఇప్పుడు వచ్చినది.
అంజలి పిక్చర్స్
సువర్ణసుందరి
[తెలుగు]

తా॥ అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గిరిజ, సూర్యకళ, రమణారెడ్డి, సి. ఎస్. ఆర్.
దర్శకత్వం: వేదాంతంరాఘవయ్య
సంగీతం:- ఆదినారాయణరావు
దీపక్ మహల్ హైద్రాబాద్: | కమల్ హైద్రాబాద్,
రాజేశ్వర్ సికింద్రాబాద్.
ప్రభాత్ నిజామాబాద్. | హనుమాన్ రాయ్‌చూర్.
వెంటనే మీ సీట్లను రిజర్వు చేసుకోండి.
ఎక్కువ తరగతులకు అడ్వాన్సు బుకింగ్ నేటి నుండి అన్ని థియేటర్లందు ఉ॥ 11-0 గం॥ నుండి సా॥ 2-0 గం॥ వరకున్నూ మరియు ఆటల సమయముల యందును గలదు.
ప్రతిరోజూ 3 ఆటలు: సా॥ 2-0, 5-45, 9-30 గం॥
తదుపరిమార్పు: రాజరాజేశ్వరి వరంగల్.
(Trupix) ఫ్రమియా రిలీజ్.

నేటిరాత్రి
25వ లేదీన గొప్ప విడుదల
గోయల్ వారి
నర్సి భగత్

తా॥ నిరూప్‌రాయ్, లలితాపవార్, ప్రతిమాదేవి, రాధాకృష్ణ, మదన్‌పురి,
సంగీతము. రవి
దర్శకత్వం. దేవేంద్రగోయల్
రాయల్ కృష్ణ చిత్ర
హైద్రాబాద్. | హైద్రాబాద్ సికింద్రాబాద్.
(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్

నేటిరాత్రి
కడుపుబ్బనవ్వు, హాస్యము, సాహసకృత్యములు- శ్రావ్యమైన సంగీతముతో ఆకర్షించు ఉత్తమ కథానిక.
బతుకమ్మ నృత్యము మిమ్ములను ఆనందపరుచును
మోడరన్ థియేటర్స్ వారి
వీరకంకణం
(తెలుగు)

తారాగణం: ఎన్- టి- రామారావు, రేలంగి, జగ్గయ్య, జమున, కృష్ణకుమారి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, కె. వి. యస్. శర్మ.
దర్శకత్వం: జి. ఆర్. రావు
సంగీతము. దక్షిణామూర్తి.
ఒకేవ్యాయము
దిల్‌షాద్ హైద్రాబాదు. | మినర్వా సికింద్రాబాదు. | టాకీస్ వరంగల్.
నేడు 3 ఆటలు. 2-30, 6-0 9-30 గం॥
(Cima) పూర్ణా పిక్చర్స్ విడుదల.

శ్రీ సుబ్బారావుకు
శ్రద్ధాంజలి
వరంగల్ నాటక సాహితీ సంస్థల ప్రతినిధులచే
(స్వ-వి)
వరంగల్లు, మే 18
వరంగల్లు నాటక సాహితీసంస్థల ప్రతినిధుల సమావేశం ఇటీవల వరంగల్ మునిసిపల్ టౌన్‌హాల్‌లో జరిగినది. ఈసమావేశం కీ॥శే॥ కొప్పరపు సుబ్బారావుగారి మరణమునకట్లనంతా సాన్నిని తెలియచ్చినది.
సమావేశంలో పాల్గొంటిన్తూ శ్రీ పి. రఘుపతిగారు సుబ్బారావుగారి జీవితచరిత్రను సంగ్రహంగా వివరించారు. మరియు ఆంధ్రనాటకరంగ అభివృద్ధికి అతను చేసిన కృషిని వివరించారు.
శ్రీ మనోహర్ స్వామి గారు మాట్లాడుతూ నటులకూ, నాటకసంస్థలకూ వారు ఇచ్చిన ప్రోత్సాహం అనన్యసామాన్యమైనదని తెల్పారు. శ్రీధరసింహస్వామి మాట్లాడుతూ, ఆంధ్ర నాటక సంఘ సమాఖ్య కార్యక్రమాలు ఒక యాత్రకు వస్తున్న రోజులలోనే సుబ్బారావుగారి మృతి చాలా విచారకరం అన్నారు.
శ్రీ డి. హనుమంతరావు, శ్రీ కళ్లేపల్లి పుల్లన్నగారు, శ్రీ ఎ. రామారావుగారు, సుబ్బారావుగారు ఆంధ్ర నాటక కళకు చేసిన సేవను వివరించారు.
సమావేశానికి అధ్యక్షత వహించిన యువకవి సుద్రనన్న తన మరణ లేఖలో శ్రీ సుబ్బారావుగారు పూర్తి చేయకుండా విడిచిపెట్టిన కార్యక్రమాన్ని మందుకు తీసుకెళ్ళాలనీ, చిత్తశుద్ధితోనూ దీక్ష వహించి ఆంధ్ర నాటక రంగానికి ఒక విశిష్టతను కూర్చటంలోనే వారి ఆత్మకు శాంతి అని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగం
(1 వ పేజి తరువాయి-)
యిష్టంగా ఉంటుందన్న అభిప్రాయాలు మూర్ఖాలి. ఉభయ ప్రాంతాలలోనూ కొన్ని కొన్ని స్వప్రయోజనాలు పొందుతాయి. అంతమాత్రాన అభ్యంతరపు పక్షమిగా తెగనాడరాదు అని శ్రీసంజీవరెడ్డిగారు వివరించారు. తెలంగాణంలో అభివృద్ధి కార్యక్రమాల విషయమై మరికొంత నమ్మకం పాఠశాల భవనాలు, పిల్లల పార్కులు, ఇతరసౌకర్యాలూ కల్పించాలనీ. ఇది మంచిదే. కాని వీటితో సరిపోదు. అభివృద్ధికార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనడంకన్నా తక్కువ ప్రోత్సాహం ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకుగాను దృష్టిలో ఎక్కువగా చేయాలి. తెలంగాణలో ప్రజలు మిగిలిన ప్రాంతాల వారికన్న పేదవారని చెప్పితే లాభంలేదు. పెంపొందే దేశస్తులందరూ పేదవారే. కనీసం వారు కాయకష్టరూపేణా సాయపడవచ్చు. గ్రామాలలో పనులు నడుస్తుంటాయి. వాటిని అభివృద్ధికార్యక్రమాలకు వినియోగించవచ్చు. కాబట్టి కలెక్టరు ప్రజాసహకారము సాధించేందుకు పూనుకోవాలని కోరుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు.
కలెక్టర్లకు అధికారాలు లేకపోలేదు, రాష్ట్రంలో శక్తి మంతుడైన అధికారి కలెక్టరు; కాని పరిస్థితుల ననుసరించి దృఢత్వంతో మాట్లాడుకోవాలి అని అయన పేర్కొన్నారు. మాట్లాడవలసినంత అధికారాలు రాజకీయపు ఒత్తిడులకు కలెక్టరు తల ఒగ్గాలని అర్థం కాదు అనికూడా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఒత్తిడులు వస్తే కలెక్టర్లు దృఢంగా ఉండవలసిందే. కాని ప్రజాసమస్యలలో మాత్రం పట్టణాల పెద్దలు అధికారదర్పాలూ కలిపెట్టి కొంత కలుపుగోలు తనం చూపాలి అని ముఖ్యమంత్రి సూచించారు. పాశ్చాత్య సమాజాలమీద ప్రభర్తనలు అలవాటు చేసుకోడం కూడా మానాలనీ దేశ్యతో కలసి కూడకుండా ఆశయ సాఫల్యాలకు మంతో కృషిచేయాలనీ ముఖ్యమంత్రి కోరినారు.
మంత్రిత్వాలు నిర్వహించే రాజకీయజోక్యాలోకూడా వారివారి లోటుపాట్లు ఉంటాయి. పిర్యాదుల్లోపు రాజకీయ పేత్తలు అధికారులకు ఇబ్బందికరంగాకూడా ఉంటాయి. కాని ప్రజలతో ప్రవర్తిస్తున్నప్పుడు దృఢంగా ఉంటూనే కలుపుగోలుతనం చూపవచ్చు- మంత్రులు తప్పుడు పనులు చేస్తే అధికారులు పరిపిడ్డగల స్థితిలో ఉండాలి అని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో అన్నారు.

పత్తికొండ
ఉపఎన్నిక
కాంగ్రెసు అభ్యర్థిలో
స్వతంత్రుని పోటీ
పత్తికొండ, మే 17
కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజక వర్గమున జూన్ 9వ తేదీన జరుగనున్న ఉపఎన్నిక సందర్భముగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పిడికిట రంగారెడ్డి, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి సహాయ కార్యదర్శి, శ్రీ పై. మహానందిరెడ్డిగారలు పట్టణ మందు కాంగ్రెసు ఎన్నికల కార్యాలయము నెలకొల్పి ప్రచార కార్యక్రమమును ఉపక్రమించారు.
ఈ నియోజక వర్గము లక్షా పదివేల జనాభాలో అరువదివేల ఓటర్లతో కూడియున్న కి. కాంగ్రెసు అభ్యర్థిగా గత ఎన్నికలలో విజయం పొందిన శ్రీ గుండ్లకొండ హనుమంతరెడ్డిగారి మరణము వలన నిర్వచిన ఖాళీలో జరుగుచున్న ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ భీమిరెడ్డిగారికి కమ్యూనిస్టుల ఐక్యములో నిలుచుండిన శ్రీ లక్ష్మీ నారాయణరెడ్డిగారికి నేరుగా పోటీజరుగుచున్నది- ఇరువురు అభ్యర్థులకూడా పాలూరు గ్రామ బాపట్లవారే గాక, దగ్గరి బంధువులుకూడా అని తెలియుచున్నది-
ఉపఎన్నికలలో ఓట్ల లెక్కింపు జూన్ 12వ జరుగుతుంది.

వ్యవసాయోత్పత్తుల
అభివృద్ధికిసూచనలు
అంతర్ రాష్ట్రీయ సమాజాభివృద్ధి విద్వత్ గోష్ఠిలో
హైద్రాబాద్, మే 18
సమాజాభివృద్ధికై ఇక్కడజరుగుచున్న అంతర్ రాష్ట్రీయ విద్వత్ గోష్ఠి నిన్న వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధిని గూర్చి ఒకరిపోట్లను అలాపించినది. అందు ప్రభుత్వపు బంజరు భూములు వీలైనంతవరకు సమాజాభివృద్ధులకు అలాట్ చేయాలని ఇది సమాజాభివృద్ధికి వ్యవసాయాన్ని ఇందు చేపట్టగలదని సూచించబడినది.
ఇంకా ఇందు కరీ భూములయిన 25 సెంట్లన్నా తక్కువగా విభజించబడరాదని ఖుష్కీ భూములయితే 50 సెంట్లని ఒక కనిష్ఠ సూచించబడినది. ఇట్టివంటివి నిర్ణయించిన భూములు చిన్నచిన్న భాగాలుగా విభాగితమై పోగలవని సంఘటన ప్రభుత్వాలు భూసమస్యల సంఘటిత పరచుటకు ఇట్టి నమిక లని నిర్ణయించినవని తెలుపబడినది. Trupix

భూదానానికై బాలాపూరు
హరిజనుల వినతి
హుయిద్రాబాద్, మే 18
హైద్రాబాద్ జిల్లా రంగారెడ్డి జిల్లా సమీపంలోగల బాలాపూరు గ్రామము నుండి ఆంధ్రప్రదేశ్ భూదానయజ్ఞ అధ్యక్షులు కంచుకొన్న వినతి పత్రంలో తమకు భూదానానికై పంచిన భూములు రేటాయించవలసిందిగా కోరారు.
ఈ గ్రామంలో వీరి సంఖ్య 400 వరకు గలదనీ తమకు వీ ఇంకా ఉపాధులు లేవనీ ఈ గ్రామంలో రోడ్డుపక్కలు అనుభవము ఇచ్చిన భూములు తమకు కలవాలని కోరుకొన్నారు.

6 వ మహత్తర వారము
నగరములో అన్నిటికన్న
మిన్నయైన చిత్రం.
ఎ. వి. యమ్. వారి
'మిస్ మేరీ'

ప్రభాత్
హైద్రాబాదు.
నేడు 3 ఆటలు
3-0, 6-15, 9-30 గం॥
మరియు
అన్ని జిల్లాలలోను
కర్నాటక్ ఫిల్మ్స్ రిలీజ్.
Trupix

హైదరాబాద్ పురపాలక సంఘం

1957 సంవత్సరము మే 20వ తేది సా॥ 5-0 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగు హైదరాబాద్ పురపాలక సంఘ సమావేశమందు ఈ క్రింది తీర్మానము కూడ చర్చించబడును.

18. స్వాతంత్ర్యసమరంలో మృతవీరులకు జోహార్లు సమర్పించుటకు శ్రీ జహందర్ అలీఖాన్ అస్ఫర్ పురపాలక సంఘ సభ్యుల ప్రతిపాదన.

ప్రేమ్‌చంద్
పురపాలక సంఘ కార్యదర్శి

విషయము:- ఫర్గో ట్రక్కు స్పేర్‌పార్ట్స్
ఫర్గో ట్రక్కుల వివిధభాగముల కొంత (స్పేర్ పార్ట్స్) సీల్డుకొటేషన్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టోర్స్ డివిజన్ నె. 2, నాగార్జునసాగర్ డామ్, బర్కత్‌పుర, హైద్రాబాద్ వారికి 27-5-1957 తేది సా॥ 2-0 గంటల లోపు అందుపర్చు పంపవలెను. దీనిలోపాటు ఎర్నెస్టు రుసుము క్రింద రు 250/- చెక్కు గా పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, హెడ్ క్వార్టర్స్, వారిపేర పంపవలెను.
కావలసిన వివిధభాగముల లిస్టు రు. 4.12 నయా పైసలు చెల్లించిన పైవారి కార్యాలయము నుండి పొందగలరు
ఎర్నెస్టు పైకములేకుండా వచ్చు కొటేషను అంగీకరింపబడవు.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
స్టోర్స్ డివిజన్ నం. II

Edited Printed & Published by N. Narottam Reddy M. A. For the Golkonda Patrika Ltd. at the Golkonda Press Hyderabad